తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సోమవారం డిసెంబర్ 15 2025 | సంపుటి :03 | సంచిక :165 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## రాజ్యాంగాన్ని రద్దు చేయాలని భాజపా చూస్తోంది

### »రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

» దిల్లీ రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ మహా ధర్నా
» 'ఓట్ చోర్-గద్దీ ఛోడ్' పేరుతో నిరసన
» ఖర్గే, రాహుల్, ప్రియాంక హాజరు
» తెలంగాణ నుంచి రేవంత్, భట్టి పాల్గొన్నారు
» 400 సీట్లు వస్తే రాజ్యాంగ మార్పు ప్రమాదం
» భాజపాను 240 సీట్లకే పరిమితం చేసిన ప్రజలు
» రాజ్యాంగం వల్లే రిజర్వేషన్లు కొనసాగుతున్నాయి
» ఎస్ఐఆర్ పేరుతో హక్కుల తొలగింపు యత్నం
» ఇది పార్టీ సమస్య కాదు.. దేశ సమస్య
» రాహుల్ పోరాటంలో తెలంగాణ సిద్ధం



**దిల్లీ:**
రాజ్యాంగాన్ని రద్దు చేయాలని భాజపా చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. 'ఓట్ చోర్-గద్దీ ఛోడ్' పేరు దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి ధర్నాలో రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.."మహాత్మా గాంధీ, అంబేద్కర్ రాజ్యాంగ రచన సమయంలో.. రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చిస్తున్నప్పుడు ఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ తదితరులు వారికి ఓటు హక్కు ఇవ్వొద్దన్నారు. కానీ.. గాంధీ, అంబేద్కర్ వారికి ఓటు హక్కు కల్పించినందున ఈ దేశంలో ప్రభుత్వం ఏర్పాటులో వాళ్లు కూడా భాగస్వాములవుతున్నారు. ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలంతో ఉన్న నరేంద్ర మోదీ, అమిత్ షా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వారి భావజాలాన్ని అమలు చేసేందుకు 400 సీట్లు కావాలని కోరుకున్నారు. భాజపాకు 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని రాహుల్ గాంధీ చెప్పడంతోనే దేశ ప్రజలు ఆ పార్టీని 240 సీట్లకు పరిమితం చేశారు.అలా చేయబట్టే ఇవాళ రాజ్యాంగం.. రిజర్వేషన్లు ఉన్నాయి. అందుకే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో ప్రయత్నాలు చేస్తున్నారు. నాడు పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీల కోసం గాంధీ, అంబేద్కర్ నిలబడినట్లే.. ఇప్పుడు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిలుస్తున్నారు. మనం వారికి అండగా నిలవాలి. ఎస్ఐఆర్ పేరుతో తొలుత ఓటరు కార్డు తొలగిస్తారు.. తర్వాత ఆధార్, రేషన్ కార్డ్ రద్దు చేస్తారు. ఆ తర్వాత వాళ్లకున్న హక్కులన్నీ గుంజుకుంటారు. ఈ సమస్య ఎన్నికలదో.. కాంగ్రెస్ పార్టీదో కాదు దేశ సమస్య. ఈ సమస్యకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేసే పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది. దేశ ప్రజలంతా కలిసి రావాలని కోరుతున్నా" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## రెండో విడతలో ప్రజాతీర్పు..
## కాంగ్రెస్ పనితీరుకు నిదర్శనం

- పంచాయతీ ఫలితాల్లో కాంగ్రెస్ మద్దతుదారుల ఘన విజయం
- గ్రామీణ ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం
- సమన్వయ ప్రచార వ్యూహాలే విజయానికి కారణం
- మంత్రులు-ఎంపీలు-ఎమ్మెల్యేల కలిసిన ప్రచారం
- ప్రజాపాలనపై సంతృప్తి రుజువు
- సీఎం రేవంత్ నాయకత్వానికి మద్దతు
- సంక్షేమ-అభివృద్ధి నేరుగా ప్రజలకు
- సామాజిక న్యాయం ప్రతిఫలించింది
- విజయం పార్టీ బాధ్యతను పెంచింది
- గ్రామీణ అభివృద్ధికి కట్టుబాటు



**హైదరాబాద్:**
రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ గ్రామీణ రాజకీయాల్లో స్పష్టమైన మార్పునకు సంకేతాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు.
అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులే ఘన విజయం సాధించడం.. ప్రభుత్వ పాలనపై గ్రామీణ ప్రజలకు ఉన్న విశ్వసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.
"పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను ఒకే వేదికపై సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు విస్తరించిన ప్రచార వ్యూహాలే ఈ విజయానికి ప్రధాన కారణం. ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా వచ్చిన ఈ తీర్పు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల గ్రామీణ ప్రజల్లో ఏర్పడిన సంతృప్తిని మరోసారి రుజువు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అమలవుతున్న ప్రజాపాలన. సంక్షేమ-అభివృద్ధి పథకాలు.. నేరుగా ప్రజలకు అందుతున్నాయి. ప్రజాసంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో ఇస్తున్న పాలన ప్రజలకు నమ్మకాన్ని కలిగించింది. పంచాయతీ ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా ప్రతిఫలించింది. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచింది. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు.



## కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం.. ఎప్పుడంటే?

**హైదరాబాద్:**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ నెల 19న (శనివారం) బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్రస్థాయి కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం? జరగనుంది. వచ్చే శనివారం మధ్యాహ్నం 2గంటలకు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో పలు అంశాలపై కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా.. కృష్ణా,గోదావరి నదీ జలాలపై కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరి, పార్టీ సంస్థాగత నిర్ణయం,కార్యచరణపై చర్చ, రాబోయే ప్రజా ఉద్యమాలు,సాగునీటి హక్కుల విషయంలో బీఆర్ఎస్ వైఖరి, రాష్ట్రానికి అన్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది.

## యాసంగికి సరిపడా ఎరువులను సరఫరా చేయాలి

- ఫిబ్రవరిలో యూరియా వినియోగం గరిష్టం
- ముందస్తుగా యూరియా నిల్వ-పంపిణీకి ఆదేశాలు
- సచివాలయంలో ఎరువుల సరఫరాపై సమీక్ష
- కేంద్ర సహకారంతో సకాలంలో సరఫరా
- రాష్ట్రంలో 2.48 లక్షల టన్నుల ఎరువుల నిల్వ
- డిసెంబరుకు 86 వేల టన్నుల యూరియా కేటాయింపు
- యూరియా పోర్టులకు చేరింది
- రవాణా ఆలస్యాలు నివారించేందుకు చర్యలు
- రైల్వే, పోర్టుల మధ్య సమన్వయం పెంపు




**హైదరాబాద్:**
యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులను సరఫరా చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వచ్చే నెల, ఫిబ్రవరి నెలల్లో అత్యధికంగా యూరియా వినియోగిస్తున్నందున దానిని నిల్వ చేసి పంపిణీకి చర్యలు చేపట్టాలన్నారు.




### హైదరాబాద్ లో డ్రగ్స్ కలకలం..
### 11 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్..

హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ ఎక్కడో ఒక చోట డ్రగ్స్ పట్టుబడుతూనే ఉన్నాయి. ఆదివారం ( డిసెంబర్ 14 ) హైదరాబాద్ లో అక్రమంగా తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేశారు పోలీసులు. బెంగుళూరు నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్ తరలిస్తుండగా పట్టుకున్నారు




## ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని
## ప్రైవేటు పరం చేసే ప్రయత్నం

» ఆర్టీసీ ప్రైవేటీకరణ యత్నం: కవిత
» బస్సులు 7500 ? 3500కు తగ్గింపు
» ఉచిత ప్రయాణంతో ఇబ్బందులు
» రవాణా దెబ్బతింటే విశ్వనగరం ఎలా?
» 'జనంబాట' అక్టోబర్ 25 నుంచి
» వీధికుక్కల సమస్య పెరుగుతోంది
» చెత్త పేరుకుపోతున్న నగరం
» స్కూల్ దగ్గర అసాంఘికాలు
» అంబర్‌పేట బ్రిడ్జ్ ఆలస్యం
» నగరానికి కొండపోచమ్మ నీరు
» అర్బన్‌లో ఇందిరమ్మ ఇళ్లు

2లో..

**హైదరాబాద్:**
ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు పరం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆమె మాట్లాడారు. "హైదరాబాద్ మహానగరంలో కోటి మంది పైచిలుకు ప్రజలు నివాసం ఉంటున్నారు. నగరంలో 7500 వరకు ఉండే ఆర్టీసీ బస్సులను.. ఉచిత బస్సు ప్రయాణం వచ్చాక 3500కు తగ్గించారు. దీంతో ప్రయాణించాలంటే ప్రజలకు చాలా ఇబ్బందిగా మారింది.

## తీవ్ర విషాదం..
## సర్పంచ్ అభ్యర్థి మృతి




**నేలకొండపల్లి:**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగరంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి దామల నాగరాజు మృతి చెందారు.




## ఆస్ట్రేలియాలో ఉగ్రదాడి..
## భారత్‌లో 'హై అలర్ట్'




## కేంద్రం,ఈసీపై
## రాహుల్ గాంధీ ఆగ్రహం

# ఆస్ట్రేలియాలో ఉగ్రదాడి.. భారత్‌లో 'హై అలర్ట్'

మొదటిపేజీ తరువాయి

భారత్‌లోని పలు ప్రధాన నగరాల్లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరికలు జారీ చేశాయి. దేశంలో యూదుల్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాద సంస్థలు దాడులు చేయొచ్చని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఢిల్లీ, బెంగళూరు, ముంబై నగరాల్లో హై-అలర్ట్ జారీ చేశారు.

ఇంటెలిజెన్స్ సమాచారం ప్రకారం.. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ప్రముఖ పర్యాటక ప్రదేశమైన బాండి బీచ్‌లో ఆదివారం సాయంత్రం 6.30 (స్థానిక కాలమానం ప్రకారం) గంటలకు కాల్పులు చోటు చేసుకొన్నాయి. ఈ కాల్పుల్లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో ఇవాళ్టి నుంచి ప్రారంభమైన యూదుల పండుగ హనుక్కా సందర్భంగా ఉగ్రవాదులు పెద్ద దాడులు చేయాలని యోచిస్తున్నట్లు భారత్‌లోని ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం అందింది. యూదుల ప్రార్థనా మందిరాలు, కమ్యూనిటీ సెంటర్లు, ఇజ్రాయెల్‌కు సంబంధించిన సంస్థల్ని ఉగ్రవాదులు ఎంపిక చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు.

**హనుక్కా పండుగ ఎప్పుడు?**

యూదులు ఘనంగా జరుపుకునే ఎనిమిది రోజుల పండుగ హనుక్కా. ఈ పండుగ డిసెంబర్ 14 నుండి ప్రారంభమైంది. ఈ పండుగ సమయంలో యూదులు పెద్ద సంఖ్యలో ప్రార్థనలు, వేడుకలు నిర్వహిస్తారు. అందువల్లే పండుగ పర్వదినాన భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

**ఏ నగరాలు ప్రధాన టార్గెట్?**

ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం యూదు సంస్థలు, ప్రార్థనా మందిరాలు, కమ్యూనిటీ సెంటర్ల వద్ద భద్రత పెంచారు. విదేశీ పర్యాటకులు, ముఖ్యంగా ఇజ్రాయెల్ పౌరుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్రం, రాష్ట్రాలు, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

# సర్పంచ్ ఎన్నికల్లో అభిమానం చాటుకున్న గ్రామస్తులు.. చనిపోయినా సరే గెలిపించారు..!

రంగారెడ్డి జిల్లాలో విషాదం మధ్య ప్రజాస్వామ్య ఘట్టం చోటుచేసుకుంది. శంకర్‌పల్లి మండలం మాసానిగూడ గ్రామ పంచాయతీ 8వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసిన పల్లె లత (42) ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. దీంతో కుటుంబసభ్యులు, మద్దతుదారులు శోకసంద్రంలో మునిగిపోయారు. అభ్యర్థి మృతితో గ్రామంలో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా విషాదంగా మారింది.

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలో విషాదం మధ్య ప్రజాస్వామ్య ఘట్టం చోటుచేసుకుంది. శంకర్‌పల్లి మండలం మాసానిగూడ గ్రామ పంచాయతీ 8వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసిన పల్లె లత (42) ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

పల్లె లత ఇటీవలే నామినేషన్ దాఖలు చేసి, డిసెంబర్ ఏడోవ తేదీన తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.



ప్రచారం మధ్యలో ఒక్కసారిగా అస్వస్థతకు గురైన ఆమె గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో కుటుంబసభ్యులు, మద్దతుదారులు శోకసంద్రంలో మునిగిపోయారు. అభ్యర్థి మృతితో గ్రామంలో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా విషాదంగా మారింది.

అయినప్పటికీ నిబంధనల ప్రకారం కొనసాగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పల్లె లతకే ప్రజలు తమ మద్దతు ప్రకటించారు. ఆదివారం (డిసెంబర్ 14) జరిగిన ఎన్నికల ఫలితాల్లో ఆమె తన సమీప ప్రత్యర్థిపై 31 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అభ్యర్థి మరణించినప్పటికీ ప్రజలు చూపిన మద్దతు చర్చనీయాంశంగా మారింది.

పల్లె లత విజయవార్త గ్రామంలో భావోద్వేగాలకు గురి చేసింది. ఒకవైపు ఆమె మృతి పట్ల తీవ్ర విచారం, మరోవైపు ప్రజలు ఇచ్చిన తీర్పు గౌరవంగా మారింది. ఆమె కుటుంబసభ్యులు, గ్రామస్థులు భావోద్వేగానికి లోనవుతుండగా, ఈ ఘటన ప్రజాస్వామ్యంలో అరుదైన సంఘటనగా నిలిచిందంటున్నారు.

# రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు.. చిన్న చిన్న ఉద్రిక్తతల మధ్య ప్రశాంతం!




తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార పార్టీ కాంగ్రెస్ ఆధిక్యంతో దూసుకుపోతోంది. తొలి దశ ఎన్నికల తరహాలోనే రెండో విడతలో బీఆర్ఎస్, బీజేపీ మూడో స్థానంలో కొనసాగుతున్నాయి. ఆదివారం (డిసెంబర్ 14) జరిగిన రెండో దశ సర్పంచ్ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు చోటు చేసుకున్నాయి.ఎన్నికల్లో ఓ సర్పంచ్ అభ్యర్థి భర్త మిస్సింగ్ మిగతా అభ్యర్థులను టెన్షన్ పెట్టింది. ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పోలింగ్ సందర్భంగా ఘర్షణలు చోటు చేసుకున్నాయి.

మెదక్ జిల్లా చేగుంట మండలం గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థి సబిత భర్త జనార్ధన్ రెడ్డి అదృశ్యం కావడం కలకలం రేపింది. ఆయన శనివారం ప్రచారం చేసిన అనంతరం అదృశ్యమయ్యాడు. ఊరి నుంచి పారిపోయాడు. ప్రత్యర్థులు జనార్ధన్ రెడ్డిని కిడ్నాప్ చేశారని.. చంపేసి ఉంటారని ప్రచారం జరిగింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు డ్రోన్ సాయంతో జనార్ధన్ కోసం గాలింపు చేపట్టారు. చివరికి పొలాల్లో జనార్ధన్‌ను గుర్తించి గ్రామానికి తీసుకొచ్చారు. ఈలోగా గ్రామంలో 70శాతానికి పైగా పోలింగ్ పూర్తయింది. అయితే సబిత ఓట్ల కోసం తన భర్తను దాచిపెట్టిందని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. తమను హంతకులుగా ముద్రవేయడం వల్ల ఓటర్లు ఛీకొట్టారని, మళ్లీ రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఖమ్మం జిల్లా ముదిగొండ పోలింగ్ కేంద్రంలో సీపీఎం, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు. మెదక్ జిల్లా కొనాయపల్లిలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. పరస్పరం దాడులకు దిగారు. దీంతో పోలీసులు రెండు పార్టీల నేతలకు నచ్చజెప్పి పంపించారు. అటు ఖమ్మం జిల్లా గోళ్లపాడులో ఎన్నికల గుర్తుకి క్షుద్రపూజలు చేశారు గుర్తు తెలియని వ్యక్తులు.. కాంగ్రెస్ అభ్యర్థి రవి ఓడిపోవాలనే ఇలా క్షుద్రపూజలు చేశారని ఆ పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

పంచాయతీ ఎన్నికల వేళ నాగర్ కర్నూల్ జిల్లా బీఆర్ఎస్‌లో వర్గపోరు బయపడింది. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి , మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అనుచరుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. తిమ్మాజీపేట మండలం అవంచలో సర్పంచ్ పదవికి పోటాపోటీగా అభ్యర్థులను నిలబెట్టారు మర్రి జనార్ధన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి. ఆవంచ లక్ష్మారెడ్డి స్వగ్రామం కావడంతో తనకు అనుకూల వ్యక్తిని బరిలోకి దింపారు. మరోవైపు తన అనుచరుడిని పోటీలో నిలబెట్టారు మర్రి జనార్ధన్. దీంతో ఇద్దరి అనుచరులు బాహాబాహీకి దిగారు.

మెదక్ జిల్లా నార్సింగి మండలం నర్సంపల్లి పెద్దతండాలో సర్పంచ్ అభ్యర్థి సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. ఓటుకు 4 వేలు పంచారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఖర్చుపెట్టిన డబ్బంతా వృథా అయిందని ఆవేదన వ్యక్తం చేశాడు.

# మెస్ ఇంచార్జ్‌గా ఉండి ఇదేం పనిరా.. కోఠి ఉమెన్స్ కాలేజీలో కలకలం..!

కోఠి మహిళా విశ్వవిద్యాలయంలో వేధింపుల ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. విశ్వవిద్యాలయంలో పీజీ చదువుతున్న పలువురు విద్యార్థినులు, తాము నివసిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ గర్ల్స్ హాస్టల్‌లో మెస్ ఇంచార్జీగా పనిచేస్తున్న వినోద్ తమను మానసికంగా వేధిస్తున్నాడంటూ షీటీమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన విద్యార్థినుల భద్రతపై తీవ్ర ఆందోళనలను కలిగిస్తోంది.

మెస్ ఇంచార్జీ వినోద్ ప్రవర్తన వల్ల హాస్టల్‌లో ఉండాలంటే భయంగా ఉందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఆయన వ్యవహారం కారణంగా చదువుపై దృష్టి సారించలేని పరిస్థితి ఏర్పడిందని విద్యార్థినులు వాపోయారు. వినోద్ ప్రవర్తన వల్ల అనేక మంది విద్యార్థినులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.

తమ ఆవేదనను ఆడియో రూపంలో కూడా వెల్లడించిన విద్యార్థినులు, అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపారు. ఈ విషయమై ఇప్పటికే హాస్టల్ వార్డెన్, కళాశాల ప్రిన్సిపాల్‌లకు



ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల స్పందన లేకపోవడంతో చివరకు రహస్యంగా ఆన్‌లైన్ మార్గంలో షీటీమ్ పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. పేర్లు బయటకు వస్తే తమ కెరీర్, భవిష్యత్తుపై ప్రభావం పడుతుందన్న భయంతోనే ఇంతకాలం మౌనంగా ఉన్నామని విద్యార్థినులు వెల్లడించారు. అయినప్పటికీ ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేశామని, తమ భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థినుల భద్రతే ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి, మెస్ ఇంచార్జీ వినోద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని, ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని షీటీమ్ పోలీసులను కోరారు. ఈ వ్యవహారంపై అధికారులు ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# నెహ్రూ జూపార్క్ వెళ్లేవారికి సరికొత్త అనుభూతి.. ఆస్ట్రేలియా కంగారూలను చూసే ఛాన్స్..

హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌ను రోజు వేలాదిమంది సందర్శకులు, పర్యాటకులు విజిట్ చేస్తూ ఉంటారు. చిన్నవారి నుంచి పెద్దవారికి వరకు ఇక్కడి వస్తూ ఉంటారు. ఇతర ప్రాంతాల నుంచి కూడా వస్తుంటారు. కుటుంబంతో సహా జూపార్క్‌కి వచ్చి రోజంతా గడుపుతారు. ఇక్కడ ఉండే జంతువులను అందరూ చూసి ఆనందపడుతూ ఉంటారు. ఇక వీకెండ్స్‌లో అయితే సందర్శకుల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. సింహాలు, పులులు, పాములు, ఏనుగులు లాంటి అనేక జంతువులు మనం నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో చూడవచ్చు. అయితే త్వరలో మరో కొత్త జంతువులు కూడా ఈ పార్క్‌లో సందర్శకులను ఆశ్చర్యానికి గురి చేయనున్నాయి.

ఆస్ట్రేలియా నుంచి కంగారులు నెహ్రూ జూపార్క్‌కు చేరుకోనున్నాయి. గుజరాత్‌లో రిలయన్స్ ఫౌండేషన్ వంతార పేరుతో జంతు సంరక్షణ కేంద్రం నడుపుతున్న విషయం తెలిసిందే. జంతువుల మార్పిడి కార్యక్రమం కింత వంతార ఆస్ట్రేలియా కంగారులను నెహ్రూ జూపార్క్‌కు ఇవ్వనుంది. ఇక ఆడ, ఒక మగ కంగారూలను అందించనుంది. ఇవి చేరుకున్న తర్వాత సందర్శకుల కోసం జూపార్క్‌లో ఉంచనున్నారు.

# ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి

ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీను ప్రైవేటు పరం చేసే ప్రయత్నం చేస్తున్నారు. రవాణా వ్యవస్థ సరిగా లేనప్పుడు హైదరాబాద్ విశ్వనగరం ఎలా అవుతుంది?అక్టోబర్ 25 నుంచి జాగృతి జనంబాట కార్యక్రమం కొనసాగుతుంది. ప్రతి జిల్లాలో రెండ్రోజులు ఉండి అక్కడి సమస్యలను తెలుసుకుంటున్నా. 15 రోజుల పాటు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయి కాబట్టి ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పర్యటించా. హైదరాబాద్‌లో వీధికుక్కలు కరవటం ప్రధాన సమస్యగా మారింది. సిటిజన్ పోలీసింగ్ ఉంటే బాగుంటుంది. పారిశుద్ధ్య కార్మికుల కొరత ఉంది.. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోతోంది. సీతాఫల్ మండి గవర్నమెంట్ స్కూల్ దగ్గర అసాంఘిక కార్యకలాపాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. త్వరలోనే స్కూల్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి. అంబర్ పేట- ముసరాంబాగ్ బ్రిడ్జ్ నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలి. కొండపోచమ్మ సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీరు అందించాలి. అర్బన్‌లో కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి. జనం బాటలో అనేక విషయాలు తెలిశాయి" అని కవిత తెలిపారు.

# యాసంగికి సరిపడా ఎరువులను సరఫరా చేయాలి

మొదటిపేజీ తరువాయి

శనివారం ఆయన సచివాలయంలో ఎరువుల సరఫరాపై సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. 'కేంద్రప్రభుత్వ సహకారంతో రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో అందించేందుకు కృషిచేస్తున్నాం. ఈ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రప్రభుత్వం అన్ని స్థాయిల్లో చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 2.48 లక్షల టన్నుల ఎరువుల నిల్వ ఉంది. కేంద్ర ఎరువులశాఖ డిసెంబరు నెలకుగానూ రాష్ట్రానికి కేటాయించిన 86,000 టన్నుల యూరియా ఇప్పటికే వివిధ పోర్టులకు చేరింది. యూరియా రవాణాకు అవసరమైన రైల్వే ర్యాక్‌లను కేటాయించడం, పోర్టుల వద్ద అనుమతులు, హ్యాండ్లింగ్ ప్రక్రియలను వేగవంతం చేయడం, షిప్పింగ్ లైన్లు, హ్యాండ్లింగ్ ఏజెన్సీలు, రైల్వే అధికారుల మధ్య సమన్వయం పెంచి రవాణాలో ఆలస్యాలను నివారించడం వంటి అంశాలపై కేంద్రమంత్రులను కోరాం' అని మంత్రి పేర్కొన్నారు.

# హైదరాబాద్ లో డ్రగ్స్ కలకలం.. 11 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్..

మొదటిపేజీ తరువాయి

నిందితుల దగ్గర నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు పోలీసులు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఇదిలా ఉండగా.. శనివారం హైదరాబాద్ లో గంజాయి, హాష్ ఆయిల్ సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. డ్రగ్స్ రవాణాలో కీలక నిందితుడితో సహా మరో ఐదుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు.

నిందితులనుంచి 5 కిలోల హాష్ ఆయిల్, 5 కిలోల గంజాయిని, బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న డ్రగ్స్ విలువ 70 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ఎచీజుఔ టీం, టాస్క్ ఫోర్స్, లంగర్ హౌస్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ లో శనివారం (డిసెంబర్13) ఈ అంతర్ రాష్ట్ర ముఠాను పట్టుకున్నారు.

ఈ కేసులో బాలాజీ అనే నిందితుడిని విచారించగా ప్రధాని నిందితుడు వైకుంఠరావు బాగోతం బయటికి వచ్చింది. 2019 నుంచి వైకుంఠరావు డ్రగ్స్ రవాణా చేస్తున్నాడు. కారు డ్రైవర్ గా పనిచేస్తున్న వైకుంఠరావు.. ఒడిశానుంచి తక్కువ ధరకు డ్రగ్స్, గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్ లో అమ్ముతున్నట్టు గుర్తించారు. గతంలో కూడా వైకుంఠరావుపై రెండు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# తీవ్ర విషాదం.. సర్పంచ్ అభ్యర్థి మృతి

మొదటిపేజీ తరువాయి

నామినేషన్ వేసిన అనంతరం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. వైద్యులు అతను బ్రెయిన్ డెడ్ తో మృతి చెందాడని నిర్ధారించడంతో, కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఇంటికి తరలించారు. నాగరాజు కు ఎన్నికల్లో ఉంగరం గుర్తును కేటాయించారు. ఎన్నికల రోజే ఇండిపెండెంట్ అభ్యర్థి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

తెలంగాణలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుంది. 3,911 సర్పంచ్ పదవులకు పోటీలో 12,782 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 29,917 వార్డులకు బరిలో 71,071 మంది అభ్యర్థులు నిలుచున్నారు. ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,307 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. రెండోదశ పంచాయతీ ఎన్నికల్లో ఒక్కో సర్పంచ్ పదవికి సగటున ముగ్గురు, నలుగురు బరిలో నిలవగా, వార్డు సభ్యస్థానాలకు సగటున ఇద్దరు, ముగ్గురు పోటీపడుతున్నారు.

మరోవైపు రెండోదశ ఎన్నికల వరకు రూ. 2.02 కోట్ల నగదు, రూ. 3.46 కోట్ల విలువైన మద్యం, రూ. 2.28 కోట్ల విలువైన డ్రగ్స్ సహా మొత్తంగా రూ. 8.59 కోట్ల విలువైన మొత్తాన్ని స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఈసీ వెల్లడించింది. మొత్తం 3,675 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి ముందుజాగ్రత్తగా 33,262 మందిని బైండోవర్ చేశామని తెలిపింది.

# కేంద్రం,ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ: ప్రతిపక్షాలకు మద్దతు ఇచ్చే ఓటర్లను ఓటర్ల జాబితానుంచి తొలగిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఆదివారం ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ఓట్ చోర్, గద్దీ ఛోడ్ ర్యాలీలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు.

ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ..'ఈసీ బీజేపీ కుమ్మక్కయ్యి వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తున్నారు. ఓట్ చోరీపై దేశ వ్యాప్తంగా 5.5కోట్ల మందికి పైగా సంతకాలు సేకరించాం. ఓట్‌చోరీపై అందరూ ఏకమవ్వాలి. ఓటర్ల జాబితాలో బోగస్ ఓట్లు జోడించారు. ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలకు పాల్పడుతున్నారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత,నిష్పక్షపాతం ఉండాలి. కానీ ఇక్కడ అలా లేదు. అందుకే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాటం చేస్తున్నాం. ఈ పోరాటానికి మీ అందరి మద్దతు కావాలి'అని రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు.

# గ్రేటర్ లో మొదలైన ఎన్నికల హడావుడి...!

- ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఉత్సవం....
- కార్పొరేటర్లు 150 నుండి 300 సీట్లకు పెంపు
- కార్పొరేటర్ సీటు కోసం పెరుగుతున్న ఆశ వావులు...
- అంచనాలు వేసుకుంటున్న నేతలు...
- హద్దులను సరిచేసుకునే ప్రయత్నంలో నేతలు...
- గున్నాల అనిల్ రెడ్డి






**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి...**
తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల ఎన్నికలు గత వారం రోజుల్లో ముగియనున్నాయి.. మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంది... రెండో విడత ఎన్నికలలో సైతం కాంగ్రెస్ పార్టీ ఏ పై చెయ్యి కావడంతో... మూడో విడత ఎన్నికల్లో తమదే విజయం అంటూ కాంగ్రెస్ పార్టీ రంకెలేస్తుంది... ఇది ఊపు మీదున్న కాంగ్రెస్ పార్టీ త్వరలోనే జెడ్పిటిసి, ఎంపీసీటి, తోపాటు గ్రేటర్ ఎన్నికలు నిర్వహించి పూర్తి గా తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ ఊపు మీద ఉంది... త్వరలోనే గ్రేటర్ ఎన్నికలు రాబోతున్నాయని ద్వితీయ శ్రేణి నాయకులు ఉత్సాహంతో ఆయా డివిజన్లో సరిహద్దులను సరిచేసుకునే క్రమంలో తల మునుకలయ్యారు... డిసెంబర్ నెల 17వ తేదీ వరకు వారి వారి అభిప్రాయాలను సూచనలు తెలియపరచాలని అధికారులు తెలపడంతో... కార్పొరేటర్ పోటీకి తలపడే ఆశావాహులు ఆయా నేతలతో మంతనాలు చేస్తూ తాము గెలవాలంటే ఫలానా హద్దులు కలపండి అంటూ ఎంపీలు, ఎమ్మెల్యేలపై లేదా ప్రధాన నాయకులపై ఒత్తిడి తీసుకువస్తున్నారు, మరి కొంతమంది ఇంకో అడుగు ముందుకేసి అధికారులకు ఫిర్యాదుల రూపంలో దరఖాస్తులు అందజేస్తున్నారు, ఏది ఏమైనా తమకు ఈ హద్దులను చేయవలసిందే అంటూ అధికారులపై ఒత్తిడి పెంచుతున్నారు. గ్రేటర్లో సైతం కాంగ్రెస్ అత్యధిక సీట్లు కైవసం చేసుకుని పాగా వెయ్యాలని దృఢ సంకల్పంతో అంచనాలు వేస్తున్నారు, దీనికి తోడు అటు బిజెపి కూడా గ్రేటర్లో తమ సత్తా చాటాలని ఎవరికి వారు అంచనాలను వేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా తమకు వచ్చిన అందిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ద్వితీయ శ్రేణి నాయకులు తమ నేతల వద్ద మోకరిల్లుతున్నారు. తమకు ఇప్పటివరకు ఊడిగం చేశామని ఇప్పుడైనా అవకాశం వచ్చింది తమకు కార్పొరేట్ సిటు దక్కేలా చూడాలని అధినాయకులను వేడుకుంటున్నారు. మరి కొంతమంది ఆశావాహులు ఇంకో అడుగు ముందుకు వేసి కాలనీలలోని పలుకుబడి ఉన్న నాయకులను కలుస్తూ ఈసారి తమకు మద్దతు ఇవ్వాలంటూ కాలనీల సంక్షేమ సంఘాలను యువ నాయకులను పలుకుబడి ఉన్న వారిని కలుస్తూ మద్దతును ఇప్పటినుండే కూడగట్టుకుంటున్నారు. తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులను అన్న ఈసారి తమరి సపోర్టు మాకే ఇవ్వాలని తమ వైపు అనుకూలంగా తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.. ఏ ఏ కాలనీలు ఏఏ డివిజన్లో కి వస్తాయని వాటి బౌండరీలను సరిహద్దులను పరిశీలించుకుంటున్నారు ఈ డివిజన్ ల నుంచి పోటీ చేస్తే తమ విజయం సునాయసంగా మారుతుందని లెక్కలు వేసుకుంటున్నారు.

## రిజర్వేషన్ల బెడద

గ్రేటర్ పురపాలక సంఘం కార్పొరేటర్ 150 నుండి 300 కు చేరుకోవడంతో రిజర్వేషన్ల బెడద మొదలైంది. ఏ డివిజన్ రిజర్వేషన్ అవుతుందో నని తలలు పట్టుకుంటున్నారు ఎట్టి పరిస్థితుల్లో ఈ డివిజన్ నుంచి పోటీ చేయాలని అటు ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు తమ డివిజన్ ని ఫలానా రిజర్వేషన్ చేయాలని లేదా జనరల్ కేటగిరి కింద చేయాలని ఎమ్మెల్యే పై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ప్రధానంగా జనరల్ కేటగిరి , జనరల్ మహిళా, బీసీ బీసీ జనరల్ మహిళ జర్వేషన్, మైనార్టీ జనరల్, మైనార్టీ మహిళ రిజర్వేషన్, ఎస్సీ జనరల్, మహిళ రిజర్వేషన్, ఎస్టీ జనరల్ ఎస్టీ మహిళ ఇన్ని రిజర్వేషన్లు ఉండడంతో ఏది అవుతుందో నని ఆందోళనలు మొదలయ్యాయి. అత్యధికంగా ఉన్న మైనార్టీ నాయకులు తమకు ఈసారి కచ్చితంగా కేటాయించే విధంగా చూడాలని , జనరల్ కేటగిరీ కింద కేటాయించే విధంగా చూడాలని మరికొందరు , ఎస్సీలు అధికంగా ఉన్న ప్రాంతంలో ఎస్సీలకు కేటాయించాలని ఎస్టీలు ఉన్నచోట తమకే ఈ డివిజన్లను కేటాయించే విధంగా చూడాలని ఎమ్మెల్యేలపై మరింత ఒత్తిడి తీసుకువస్తున్నారు. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న రీతిలో కురిదిలో పడ్డ ఎలుకలాగా తయారయింది నేతల పరిస్థితి. ఇప్పటివరకు ఎలాంటి ఒత్తిడి లేకుండా హాయిగా గడిచిపోయిన ఎమ్మెల్యేలు ప్రధాన నాయకులు కు ఈ డివిజన్ల తో తలనొప్పిగా మారింది. ఇది ఇలా ఉంటే మరికొంద నేతలు ఏది అయినా తాము పోటీ చేసేది పక్క అంటూ ఇప్పటినుండే కాలనీలలో ప్రదక్షిణలు ప్రచారాలు మొదలుపెట్టారు . ఏ రిజర్వేషన్లు వచ్చిన జనరల్ వచ్చిన ఎవరినైనా ఒక తమ కుటుంబ సభ్యుల నుండి పోటీ చేయిస్తామని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఇంకొందరు మా వర్గం వారు ఎక్కువగా ఉన్నారు. అంటూ ఆయా వర్గాల వారు పైరవీలు కొనసాగిస్తున్నారు. తమకు అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు ఇప్పుడు ఎవరి మాట వినాలో వింటే ఏ సమస్య ఎదురవుతుందో నేతల కు దిక్కుతోచని పరిస్థితుల్లో తలలు పట్టుకుంటున్నారు. ఒకవేళ చెప్పిన ఉన్నతాధికారులు ఏమేరా సహకరిస్తారు తెలియని పరిస్థితి నెలకొంది ప్రజాప్రతినిధుల పరిస్థితి. ఏ ఏ డివిజన్లు జనరల్ అవుతాయో,
బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు అవుతాయో వేచి చూడాల్సిందే .

# హౌసింగ్ బోర్డ్ కాలనీ ని మూడు డివిజన్లుగా విడదీయడం సబబేనా...

- తెలుగుదేశం పార్టీ కెపిహెచ్బి కాలనీ డివిజన్ నేతల ప్రశ్న...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
పేద,మధ్య తరగతుల వారికోసమే నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలని మూడు ముక్కలా చేయడం ఏమిటని కెపిహెచ్బి కాలనీ తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు వ్యతిరేకించారు.
పేద,మధ్య తరగతుల వారికోసమే నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలనినీ కెపిహెచ్బి కాలనీ,బాలాజీనగర్, వసంత్ నగర్ అని మూడు ముక్కలు చేసి విడతీయడం సభబా,
ఇప్పటికే వాటర్, డ్రేనేజ్, ట్రాఫిక్, అక్రమ కట్టడాలు, ఇళ్ల మధ్య వైన్ షాపులు, హాస్టల్ వలన అంబులెన్స్ లు పోవడానికి దారి లేకుండా ఇబ్బందులతో వున్న ప్రజలకు మరొక ఇబ్బంది సృష్టించి నట్లు అవుతుందన్నారు. కెపిహెచ్బి కాలనీ పరిసర ప్రాంతాలలో ఒక గవర్నమెంట్ స్కూల్ లేక,100 పడకల హాస్పిటల్ లేక , లైబ్రరీ లేక, అట స్థలము లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు ముగ్గురు కార్పొరేటర్లతో మరోసమస్యగా మారుతుందన్నారు.
మోరీలు ఒక డివిజన్ లో పొంగితే మురికి నీరు వేరొక డివిజన్ లో పారడం ఇబ్బంది పడుతున్న ప్రజలు ఎవరి వద్దకు వెళ్ళాలి అన్నారు.
కెపిహెచ్బి కాలనీ డివిజన్ ఈ డబ్ల్యూ ఎస్ ఎల్ఐసి ఎంఐజి హెచ్ఐజిలలో నివసించే ప్రజలను విడతీయకుండా ఒక్కరి సారధ్యం ఉండేలా పునరాలోచన చేయాలని జిహెచ్ఎంసి అధికారులను తెలుగు దేశం పార్టీ తరుపున కోరుకుంటున్నాము అన్నారు. ఈ సందర్భంగా వారు డివిజన్ల విషయములో పునరాలోచించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్.కె సత్తార్, కేతినేని కిషోర్, కొల్లూరి శ్రీనివాసులు, జంపనిసాయి,భాషా, రసూల్, సాయిచందు తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట ప్రగతి నగర్ లో రెండు ఇల్లు దగ్ధం...

- బాధితులను పరామర్శించిన టి పి సి సి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ మున్సిపల్ ఆఫీస్ రోడ్ లో ప్రగతి నగర్ రోడ్ నెం.1 ఎదురుగా ఉన్న ప్రేమ్ అనే వ్యక్తి ఇంటిలో నిన్న ఆకస్మాత్తుగా మంటలు ఎగిసిపడి ఇంటితో పాటు అద్దెకు ఉన్న ఉపేందర్ అనే బైక్ మెకానిక్ షాప్ మంటల్లో దగ్ధమైన విషయం తెలుసుకున్న టి పి సి సి ఉపాధ్యక్షలు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సంఘటన స్థలాని పరిశీలించి బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి తహసీల్దార్ కి ఫోన్ చేసి మాట్లాడి సంఘటన స్థలాని పరిశిలించమని చెప్పి బాధితులకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గోపిశెట్టి రాఘవేందర్, తూము సంతోష్, సప్పిడి భాస్కర్, తూము కొండల్, విజయ్, ఎండీ నయీమ్ తదితరులు పాల్గొన్నారు

# కృష్ణ భక్తిభావనలో కర్మలను ఆచరించడమే నిజమైన ధర్మం

**- కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి : విభిషణ్ ప్రభుజీ**



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 14:**
మనిషి శ్రీకృష్ణ భగవానునికి నిత్యదాసుడని, కృష్ణ భక్తిభావనలో కర్మలను ఆచరించడమే నిజమైన ధర్మమని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభుజీ సెలవిచ్చారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో పట్టణంలోని మహీంద్రా కాలనీ వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో ఆదివారం నాడు 185వ నగర సంకీర్తన అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రవచించారు. కృష్ణ రసభావనలో మనిషి నిమగ్నమై ఉండడం ద్వారా శ్రీకృష్ణ భగవానునితో ప్రత్యక్ష బంధాన్ని ఏర్పరుచుకోగలరని వెల్లడించారు. భగవానుని ఆదేశాలు పాటించే భక్తులు కర్మ బంధనాలను బడసి దివ్యస్థితికి చేరుకొంటారని పేర్కొన్నారు. ప్రస్తుత కలియుగంలో హరేకృష్ణ మహామంత్రమే ముక్తికి మార్గమని, ప్రతిరోజూ మహామంత్రం జపం చేయడం ద్వారా కలిగే అనుభూతిని వెరెవరూ పొందలేరని అన్నారు. ఈ సందర్భంగా శ్రీమద్భగవద్గీత సాంఖ్యయోగంలోని 53 వ శ్లోకాన్ని సోదాహరణంగా వివరించారు. అంతకుముందు శ్రీకృష్ణ కీర్తనలతో కాలనీలోని ప్రధాన వీధులలో శోభయాత్ర నిర్వహించారు. కీర్తనలకు అనుగుణంగా భక్తులు నృత్యాలు చేస్తూ ఆనందపారవశ్యంలో మునిగిపోయారు. ఇదే క్రమంలో 185 వారాలుగా అప్రతిహతంగా కొనసాగుతూ వస్తున్న నగర సంకీర్తన కార్యక్రమాన్ని వివిధ మాధ్యమాల ద్వారా జన బహుళ్యానికి పరిచయం చేస్తూ ప్రాచుర్యం కల్పిస్తున్న ప్రముఖ పాత్రికేయులు వై. శ్రీనివాస్ రెడ్డి, జె శ్రీనివాస్ రెడ్డి, అంజన్న, మోహనరెడ్డి, జ్ఞానరెడ్డి, వీరేశం లకు విభిషణ్ ప్రభుజీ శాలువాతో సత్కరించి భగవద్గీత పుస్తకాలను అందజేశారు. ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో 150 వ పల్లె సంకీర్తన అట్టహాసంగా జరిగింది. గ్రామ ఆంజనేయస్వామి ఆలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర గ్రామ వీధుల మీదుగా జాతీయ రహదారిని చేరుకొంది. చిన్నారుల భక్తి కీర్తనలకు అనుగుణంగా బృందం యావత్తు నృత్యాలు చేస్తూ భక్తి భావంలో మునిగిపోయారు.అనంతరం స్థానిక స్వస్తిక్ రెస్టారెంట్ మహేందర్ గోడకే ప్రసాద వితరణ చేశారు.
శ్రీల ప్రభుపాదుల స్ఫూర్తి తో మార్నింగ్ వాక్‌లి
జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శ విద్యాలయం ప్రాంగణంలో శ్రీల ప్రభుపాదుల స్ఫూర్తి తో ప్రతి రోజు ఉదయం 6.30 గంటలకు మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు హరేకృష్ణ మూమెంట్ బాధ్యులు ప్రకటించారు. మార్నింగ్ వాక్ లో భాగంగా హరేకృష్ణ మహామంత్ర జపం తో వాకింగ్, కీర్తనలు, ఏరోబిక్స్, యోగా, ప్రాణాయామం, కథా శ్రవణం కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం లో భాగస్వాములై మానసిక ప్రశాంతతో పాటు శారీరకంగా దృఢత్వం కలిగి ఉండాలని కోరారు.

# సీనియర్ సిటిజన్స్ కు అవగాహన కార్యక్రమం...

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సమాఖ్య కూకట్‌పల్లి చాప్టర్ తెలంగాణ ఆధ్వర్యంలో 80 సంవత్సరాల వయసు పైబడిన సీనియర్ సిటిజెన్స్ కు సన్మానము, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీనియర్ సిటిజన్స్ పథకాలపై అవగాహన సదస్సు కూకట్‌పల్లి వివేకానంద నగర్ లో రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యతిదిగా అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు వద్దేపల్లి రాజేశ్వరరావు హాజరై సీనియర్ సిటిజన్లను సన్మానించిన అనంతరం వారిని ఉద్దేశిస్తూ ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం వృద్ధుల సంక్షేమానికి పెన్షన్లు, ఆరోగ్య భద్రత, ఉచిత వైద్య సేవలు, ఆర్థిక సహాయ పథకాలు వంటి అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. సీనియర్ సిటిజన్లు ఈ పథకాలపై పూర్తి అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. చివరగా మీ పెద్దల ఆశీర్వాదాలు మాపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఈ సదస్సులో సమాఖ్య ప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ విద్యా విధానం -2020కు వ్యతిరేకంగా ఉద్యమం

**- ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు ఆదర్శ ఎం సాజి**

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020కు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు ఆదర్శ ఎం సాజి తెలిపారు. తిరుపతిలో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఈ విధానం ద్వారా దేశంలోని విద్యా వ్యవస్థను 'వ్యాపారీకరణ, కేంద్రీకరణ, మతీకరణ' చేయాలని ప్రయత్నిస్తున్నదన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన ఓ సమావేశంలో మాట్లాడిన విద్యార్థి నేతలు, గత కొన్ని సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా దాదాపు 89 వేల ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడ్డాయని పేర్కొన్నారు. గత నాలుగేళ్లలో 65 లక్షలకు పైగా విద్యార్థులు చదువులు మానేశారని, ఇది ప్రైవేటు విద్యకు ప్రాధాన్యం ఇచ్చి ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేయడం వల్లే జరిగిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే 12 వేలకుపైగా పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నాయని, ఒకే ఉపాధ్యాయుడు అన్ని తరగతులు, అన్ని విషయాలు బోధించాల్సి రావడం వల్ల పేద, అణగారిన వర్గాల పిల్లల విద్యా నాణ్యత తీవ్రంగా దెబ్బతింటోందని తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను క్రమంగా 'విచ్ఛిన్నం' చేస్తోందని ఆరోపించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఫీజుల పెంపు, స్కాలర్‌షిప్‌ల కోతలతో విద్యను డబ్బు ఉన్నవారికే పరిమితం చేస్తున్నారన్నారు. దీంతో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఆర్థిక భారాలు పెరుగుతున్నాయని తెలిపారు. ఇటీవలి కార్మిక చట్టాల మార్పులను కూడా వారు విమర్శించారు. ఇవి కార్మికులు, యువత, విద్యార్థులపై దాడిగా మారాయని, సాధారణ ప్రజల సంక్షేమంపై కేంద్రానికి నిజమైన నిబద్ధత లేదని ఆరోపించారు. పాఠ్యపుస్తకాల్లో మార్పుల పేరుతో చరిత్రను 'వక్రీకరించే' ప్రయత్నాలు
జరుగుతున్నాయని సమావేశం తీవ్రంగా ఖండించిందన్నారు. భగత్‌సింగ్, డా. బీఆర్ అంబేడ్కర్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల పాఠాలను తొలగించి, వి.డి. సావర్కర్ వంటి వారిని జాతీయ నాయకులుగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. అలాగే హిందుత్వ భావజాలం, అశాస్త్రీయ అంశాలను పాఠ్యాంశాల్లోకి తీసుకువచ్చి శాస్త్రీయ దక్పథం, లౌకిక విలువలను దెబ్బతీస్తున్నారన్నారు. ఎన్ఈపీ-2020ను వారు 'జాతీయ బహిష్కరణ విధానం'గా అభివర్ణిస్తూ, దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా, జాతీయ స్థాయిలో ఉద్యమాలను కొనసాగిస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఈ సమావేశం రాష్ట్రం మొత్తంలోనే కాక దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో పోరాటాలకు నూతన ఉత్సాహాన్ని ఇస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్య హక్కుగా కొనసాగాలే తప్ప ఆదాయంపై ఆధారపడి ఉండే ప్రత్యేక హక్కుగా మారకూడదని వారు స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు ఐక్య ఉద్యమానికి రావాలని పిలుపునిచ్చారు.

# ఎపిలో ఉత్తమ పారిశ్రామిక విధానం

- భారత్ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడులు
- ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.భారత్ వైపు ప్రపంచం చూస్తోందన్నారు. భారత్‌లో పెట్టుబడులు ఎలా పెట్టాలని.. భారత్ మార్కెట్‌లో ఎలా అడుగు పెట్టాలనే దానిపై ప్రపంచ దేశాలు చూస్తున్నాయని వెల్లడించారు. ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌలిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళ్ళు రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని పని చేస్తున్నారని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఏరో స్పేస్, బయో టెక్నాలజీ ఇలా అనేక రంగాల్లో క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ ఆ దిశగా అడుగులు వేయాలని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సూచనలు చేశారు.పెద్ద పరిశ్రమలు వచ్చే దగ్గర చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని.. వాటిని చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో మంచి డిమాండ్ ఉందని.. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా పని చేయాలన్నారు. భారత్‌లో అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ ఎక్కువగా తయారు అవుతాయని.. వీటికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా అడుగులు వేయాలని చెప్పుకొచ్చారు. స్థానిక ఉత్పత్తులను గుర్తించి వాటికి తగ్గట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు వెళ్లి.. ఉన్న సమస్యలు అక్కడ వివరిస్తే.. పారిశ్రామిక భవిష్యత్తుకు కావాల్సిన పరిష్కారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి సిద్దాంతం ప్రపంచంలో జర్మనీలో ఉందన్నారు. విద్యార్థులను పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేసే వ్యవస్థ ఇది అని తెలిపారు. మంత్రి నారా లోకేష్.. ఈ వ్యవస్థను దగ్గర ఉండి మానిటర్ చేస్తూ ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను కేటాయించారని చెప్పారు. వెంచర్ క్యాపిటల్ క్రియేట్ చేసి.. మానిటైజ్ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఏ విధంగా అడుగులు వేస్తుందో తెలుసుకోవాలని అన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని అందరూ వాడుకోవాలని... యువత తమ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని అన్నారు. మీ ఐడియాకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యరూపం ఇస్తుందన్నారు. రుణ, మార్కెట్, ప్రాజెక్ట్ తయారీ సహా ఇతర సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
సోమవారం డిసెంబర్ 15 2025

# క్రీడా పోటీలతో మానసిక ఉల్లాసం: "నల్లమిల్లి"

- టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించిన "ఎమ్మెల్యే"



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**
నిరంతరం వృత్తి ఒత్తిడిలో ఉండే ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు మానసిక ఉల్లాసం కలిగించడమే కాకుండా ఆరోగ్యానికి దోహదం చేస్తాయని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రం "అనపర్తి"శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న "ప్రభుత్వ ఉపాధ్యాయుల" క్రీడా పోటీలు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో గల పది మండలాల పురుష,మహిళా ఉపాధ్యాయులకు వేర్వేరు గా నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా కోరుకొండ-రంగంపేట మండలాల పురుష ఉపాధ్యాయుల క్రికెట్ టీం కు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, సర్పంచ్ గొల్లు హేమ తులసి (కుతుకులూరు), ఎంఈవో సత్తి రెడ్డి, బాబూరావు ఇంకా పలువురు కూటమి నేతలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆరోగ్యంమే లక్ష్యంగా సంసద్ ఖేల్ క్రీడా పోటీలు: ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంసద్ ఖేల్ క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 16,17 తేదీల్లో జరిగే సంసద్ ఖేల్ మహోత్సవ-2025 క్రీడా పోటీలకు సంబంధించి అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ బిజెపి కి చెందిన పార్లమెంటు సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో మొదట అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అందులో భాగంగా అనపర్తి నియోజకవర్గంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ర్యాంకులు మార్కులకే పరిమితమయ్యే విద్య కాకుండా ఆరోగ్యాన్ని ప్రాతిపదికగా చేసుకున్న విద్య ఉండాలని, మానసిక ఎదుగుదలకు దోహదపడే విధంగా పిల్లలను తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. ఈ సమావేశంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, మాజీ చైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు,జనసేన నేత రావాడ నాగు,అనపర్తి,బిక్కవోలు,రంగంపేట, పెదపూడి మండల ఎంపీడీవో,ఎంఇఓ,పిడి,పీఇటి, స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, ఎన్ డి ఏ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ ఇంటర్నేషనల్ స్కూల్ స్కిల్ ల్యాబ్స్ కార్యక్రమం విజయవంతం




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కుత్బుల్లాపూర్**
గాజుల రామారంలో నూతనంగా ప్రారంభించిన అర్బన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవిష్కరించిన స్కిల్ ల్యాబ్స్ కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో కృషి చేసిన నిష్ణాతులు పాల్గోని విద్యార్థులకు, తల్లి దండ్రులకు విద్యావిధానాల మీద సహేతుకమైన అవగాహనను కల్పించారు గ్లోబల్ కెరీర్ కౌన్సెలర్ డా? మనీష్ జా ప్రసంగిస్తూ వర్తమాన విద్యావ్యవస్థలో విద్యార్థుల సామర్థ్యం - తల్లిదండ్రుల అవగాహన అనే అంశంపై వివరణాత్మక సందేశం ఇచ్చారు. మైరా అకాడమీకి చెందిన . దేవరాజ్ సుధ మాట్లాడుతూ ' కౌమార దశలో విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పులు అనే అంశంపై తమ అనుభవాలను పంచుకున్నారు.
పాఠశాల ఫౌండర్, సి.ఇ. ఒ బండి సురేంద్ర నాయుడు మాట్లాడుతూ "విద్యా విధానంలో వినూత్నమైన మార్పుల కోసమే ఈ పాఠశాలను నెలకొల్పామని తెలి-పారు.
ఈ కార్య క్రమంలో డైరెక్టర్లు వీరేశం, ప్రియాంక, మౌనిష్ యాదవ్ మరియు బోదనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిర్లా మ్యూజియంలో సాధన పురస్కార్ అవార్డ్స్ అందజేత...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
నగరంలోని బిర్లా మ్యూజియంలో నిర్వహించిన సాధన పురస్కార్ అవార్డ్స్ కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్న శ్రీశైలం యాదవ్ హాజరయ్యారు. వివిధ కళలలో ఎంతో నైపుణ్యం ప్రదర్శించే వారిని గుర్తించి ఒకే వేదిక మీదకి తీసుకువచ్చి వారి ప్రతిభను అందరికీ చూపి ఘనంగా సత్కరించడమే మా లక్ష్యం అని సంస్కృతి ఫౌండేషన్ నిర్వాహకురాళ్ళు వసుంధర , దివ్యశుధ తెలిపారు. అనంతరం చిన్న శ్రీశైలం యాదవ్ అన్న నిర్వాహకులను ఘనంగా సత్కరించి మూమెంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా చంద్రప్రకాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు....

- శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భారతీయ యువ మోర్చా ఉపాధ్యక్షులు చంద్రప్రకాశ్ రెడ్డి సోదరుడు విక్రాంత్ రెడ్డి (విక్కీ) పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని విక్కీ మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు విక్రాంత్ రెడ్డిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రప్రకాష్ రెడ్డి, ప్రణయ్, వినయ్, నాగరాజు, ఫణీంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో విషాదం నాలుగు సంవత్సరాలు చిన్నారి మృతి



**తెలుగు వెలుగు ప్రతినిధి మంచిర్యాల జిల్లా డిసెంబర్ 14:**
మంచిర్యాల జిల్లా తాండూరు మండలం రేష్మి గ్రామపంచాయతీ బల్వనూర్ గ్రామ లో రోడ్డు ప్రమాదం రాళ్లపాడు కు చెందిన నాలుగు సంవత్సరాల చిన్నారి మృతి చెందింది తన బాబాయ్ గణేష్ తో కలిసి అతని ఇంటికి బైక్ పై బయలుదేరి క్రమంలో బలహన్సు సమీపంలో ఓటర్లను తరలిస్తున్న బోలోరే వాహనం ఢీకొనడంతో చిన్నారి మృతి మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన స్థానికులు

# జగద్గిరిగుట్ట దీనబంధు కాలనీలో ఘనంగా 18వ మహా పడిపూజ మహోత్సవం...

- ప్రత్యేక పూజలు చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జగద్గిరిగుట్ట దీనబంధు కాలనీలో నోముల రమేష్ ఋషి గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ మహా పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి మహేష్ కుమార్ గౌడ్ గురు స్వామి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురు స్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాజేశ్వరరావుని మహేష్ గౌడ్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భాస్కర్ గౌడ్ స్వామి, గోపాల్ రావు గురుస్వామీ, శ్రీహరి యాదవ్ స్వామి, అయ్యప్ప భక్తులు, కాలనీవాసులు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మహా పడిపూజ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఆల్విన్ కాలనీ పద్మశాలి సంక్షేమ సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ పద్మశాలి సంక్షేమ సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ వెంకటేశ్వర నగర్ దీనబందు కాలని లోని శివ భక్త ఆమార్కండేయ గుడి లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలి అన్న దానసత్రం యాదగిరి గుట్ట అధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అధ్యక్షులు చిట్టిపోలు బిక్షమయ్య. ప్రదాన కార్యదర్శి కోడూరి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, ఆల్విన్ కాలని పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు కార్యవర్గ సభ్యులు, పద్మశాలి కుల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ కాలనీ ని మూడు డివిజన్లుగా విడదీయడం సబబేనా...

- తెలుగుదేశం పార్టీ కెపిహెచ్బి కాలనీ డివిజన్ నేతల ప్రశ్న...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
పేద,మద్య తరగతుల వారికోసమే నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలని మూడు ముక్కలా చేయడం ఏమిటని కెపిహెచ్బి కాలనీ తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకులు వ్యతిరేకించారు.
పేద,మద్య తరగతుల వారికోసమే నిర్మించిన హౌసింగ్ బోర్డు కాలనినీ కెపిహెచ్బి కాలనీ,బాలాజీనగర్, వసంత్ నగర్ అని మూడు ముక్కలు చేసి విడతీయడం సభబా, ఇప్పటికే వాటర్, డ్రేనేజ్, ట్రాఫిక్, అక్రమ కట్టడాలు, ఇళ్ల మద్య వైన్ షాపులు, హాస్టల్ వలన అంబులెన్స్ లు పోవడానికి దారి లేకుండా ఇబ్బందులతో వున్న ప్రజలకు మరొక ఇబ్బంది సృష్టించి నట్లు అవుతుందన్నారు. కెపిహెచ్బి కాలనీ పరిసర ప్రాంతాలలో ఒక గవర్నమెంట్ స్కూల్ లేక,100 పడకల హాస్పిటల్ లేక , లైబ్రరీ లేక, అట స్థలము లేక ఇబ్బంది పడుతున్న ప్రజలకు ముగ్గురు కార్పొరేటర్లతో మరోసమస్యగా మారుతుందన్నారు.
మోరీలు ఒక డివిజన్ లో పొంగితే మురికి నీరు వేరొక డివిజన్ లో పారడం ఇబ్బంది పడుతున్న ప్రజలు ఎవరి వద్దకు వెళ్ళాలి అన్నారు.
కెపిహెచ్బి కాలనీ డివిజన్ ఈ డబ్ల్యు ఎస్ ఎల్ఐసి ఎంఐజి హెచ్ఐజిలలో నివసించే ప్రజలను విడతీయకుండా ఒక్కరి సారథ్యం ఉండేలా పునరాలోచన చేయాలని జిహెచ్ఎంసి అధికారులను తెలుగు దేశం పార్టీ తరుపున కోరుకుంటున్నాము అన్నారు. ఈ సందర్భంగా వారు డివిజన్ల విషయములో పునరాలోచించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్.కె సత్తార్, కేతినేని కిషోర్, కొల్లూరి శ్రీనివాసులు, జంపనిసాయి,భాషా, రసూల్, సాయిచందు తదితరులు పాల్గొన్నారు.

# మూసాపేట ప్రగతి నగర్ లో రెండు ఇల్లు దగ్ధం...

- బాధితులను పరామర్శించిన టి పి సి సి ఉపాధ్యక్షులు బండి రమేష్ ...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ మున్సిపల్ ఆఫీస్ రోడ్ లో ప్రగతి నగర్ రోడ్ నెం.1 ఎదురుగా ఉన్న ప్రేమ్ అనే వ్యక్తి ఇంటిలో నిన్న ఆకస్మాత్తుగా మంటలు ఎగిసిపడి ఇంటితో పాటు అద్దెకు ఉన్న ఉపేందర్ అనే బైక్ మెకానిక్ షాప్ మంటల్లో దగ్ధమైన విషయం తెలుసుకున్న టి పి సి సి ఉపాధ్యక్షలు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ బండి రమేష్ సంఘటన స్థలాని పరిశీలించి బాధితులను ఓదార్చారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి తహసీల్దార్ కి ఫోన్ చేసి మాట్లాడి సంఘటన స్థలాని పరిశిలించమని చెప్పి బాధితులకు కాంగ్రెస్ పార్టి తరపున ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గోపిశెట్టి రాఘవేందర్, తూము సంతోష్, సప్పిడి భాస్కర్, తూము కొండల్, విజయ్, ఎండీ నయీామ్ తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజన్స్ కు అవగాహన కార్యక్రమం...

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సమాఖ్య కూకట్‌పల్లి చాప్టర్ తెలంగాణ ఆధ్వర్యంలో 80 సంవత్సరాల వయసు పైబడిన సీనియర్ సిటిజెన్స్ కు సన్మానము, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీనియర్ సిటిజన్స్ పథకాలపై అవగాహన సదస్సు కూకట్‌పల్లి వివేకానంద నగర్ లో రామచంద్రారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్యతిదిగా అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై సీనియర్ సిటిజన్లను సన్మానించిన అనంతరం వారిని ఉద్దేశిస్తూ ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం వృద్ధుల సంక్షేమానికి పెన్షన్లు, ఆరోగ్య భద్రత, ఉచిత వైద్య సేవలు, ఆర్థిక సహాయ పథకాలు వంటి అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. సీనియర్ సిటిజన్లు ఈ పథకాలపై పూర్తి అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. చివరగా మీ పెద్దల ఆశీర్వాదాలు మాపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ సదస్సులో సమాఖ్య ప్రతినిధులు, సీనియర్ సిటిజన్లు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరిన బిఆర్ఎస్ నాయకులు



**రాచకొండ మీడియా ప్రతినిధి వేములవాడ**
వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చందనం శ్రీనివాస్, స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యులుగా విజయం సాధించిన నేరెళ్ల సరిత గిరి ప్రసాద్, హరిదాసు, శ్రీనివాస్ సుమారు 50 మంది బిఆర్ఎస్ నాయకులు ఆదివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

# చలికి వణుకుతున్న నిస్సహాయ వృద్ధులకు అండగా భరోసా



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 14:**
నిరుపేద నిస్సహయ వృద్ధులకు, మహిళలకు చలికి వనకకూడదని భరోసా స్వచ్ఛంద సంస్థ సహకారంతో దాత వల్లబ్ సాయినాథ్ వారి తండ్రి పురుషోత్తమ చారి జ్ఞాపకార్థంగా వారి జన్మదినాన్ని పురస్కరించుకొని సుమారుగా 20 మందికి స్వెటర్స్, గరం కోట్స్ పలువురు పుర ప్రముఖుల మధ్య నిస్సహాయులకు పల్లికొండ రాజేష్ ఆధ్వర్యంలో అందజేశారు. పల్లికొండ రాజేష్ మాట్లాడుతూ నిస్సహాయ వృద్ధులు చలికి వణుకుతూ ఇబ్బంది పడుతున్నారని వారికి ఏమైనా చేద్దామని చెప్పిన వెంటనే దాత సహకారంతో వారికి గరం కోట్స్ ఇప్పించడం చాలా అభినందనీయం అని, భరోసా సేవలు బాధ్యతగా ఉంటున్నాయని ఇందుకు సహకరించిన వల్లబ్ సాయినాథ్, భరోసా సంస్థ వారికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో గున్నాల శ్రీనివాస్, సాదు రమేష్, సాయి కిరణ్, జమీర్, అఫ్జల్,రమేష్, సన్నీ, బాషాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న మనాలి ఠాకూర్

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 14:**
పాలకుర్తి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధికి సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు.

# ఫెన్సింగ్ తో విష్ణాయానికి వచ్చే భక్తులకు "పార్కింగ్ పాట్లు": మాజీ ఎమ్మెల్యే సత్తి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి):**





అనపర్తి కర్రి అప్పారావు నివాసానికి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఫెన్సింగ్ వేయడం వలన సమీపంలో ఉన్న విష్ణాలయం కు వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ ఇబ్బందితో పాటు విష్ణాలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాలు, వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో అనేక ఇబ్బందులు ఏర్పడతాయని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే సత్తి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆ ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 6 కుటుంబాలకు దారి లేని పరిస్థితి ఏర్పడిందని హిందూత్వం మా అజెండా అని చెప్పే బిజెపి నేతలు చేసే ఇటువంటి తరహా పనులు చేయడం తగదని హితవు పలికారు. ఫెన్సింగ్ వల్ల కర్రి అప్పారావు కుటుంబానికి ఎటువంటి నష్టం లేకపోయినా పరిసరాల్లో నివసిస్తున్న కుటుంబాలు, భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విష్ణాలయం(ఫెన్సింగ్) ప్రాంతంలోని సరైన దారి లేకుండా పోయిందని కేవలం మూడు అడుగుల మార్గాన్ని మాత్రమే విడిచిపెట్టడం తో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే రాజకీయ ప్రస్థానంలో కీలక పాత్ర పోషించిన కర్రి అప్పారావు కుటుంబం నివసించే ప్రాంతంలో ఈ చర్యలు తీసుకోవడం వల్ల ఆ కుటుంబానికి ఇబ్బంది ఏమీ లేదని మాజీ ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇదే తరహా నిబంధనలు ఎమ్మెల్యే స్వగ్రామం రామవరం లో ఎందుకు అమలు కావడం లేదని ఆయన ప్రశ్నించారు.

# వాగొడ్డు రామన్నపల్లె గ్రామాన్ని దత్తత తీసుకుంటా - సర్పంచ్ అభ్యర్థి కారింగుల స్వప్న-రాజేందర్‌ను గెలిపించండి

- కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట డిసెంబర్ 14**
**వాగొడ్డు రామన్నపల్లె:**
గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందకుంట మండలం వాగొడ్డు రామన్నపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కారింగుల స్వప్న%-%రాజేందర్‌కు మద్దతుగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో తిరుగుతూ ప్రజలను కలుసుకుని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు.
ప్రణవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కారింగుల స్వప్న%-%రాజేందర్ నిజాయితీతో, సేవాభావంతో పనిచేసే వ్యక్తి అని పేర్కొన్నారు. "సదా ప్రజల సేవలో నిలిచే నాయకుడిగా ఆయనను





ఆశీర్వదించి గెలిపించండి. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన వ్యక్తిని గుర్తించి ఓటు వేయాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధికి తాను పూర్తి హామీ ఇస్తున్నానని, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.
ఈ సందర్భంగా కీలక ప్రకటన చేస్తూ, కారింగుల స్వప్న%-%రాజేందర్ గెలుపొందితే వాగొడ్డు రామన్నపల్లె గ్రామాన్ని తాను దత్తత తీసుకుని సమగ్ర అభివృద్ధి చేపడతానని వొడితల ప్రణవ్ హామీ ఇచ్చారు. రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటామని తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించి సీరియల్ నంబర్%-%1, ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి కారింగుల స్వప్న%-%రాజేందర్‌ను గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా మద్దతు తెలిపారు.

# అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ 2025కు అపూర్వ స్పందన

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 14**
అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ మాథ్స్ ఒలంపియాడ్ - 2025 టెస్ట్ (AMOT) నిర్వహణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి
మాట్లాడుతూ శ్రీ శ్రీనివాస రామానుజన్ భారతదేశ గర్వించదగ్గ గణిత శాస్త్రవేత్తని, వారు చేసిన సేవలు చాలా చిరస్మరణీయమని , చారిత్రాత్మకమని కొనియాడారు. చిన్నతనం నుండే గణిత శాస్త్రంలో మక్కువ పెంచుకొని అద్భుతాలు సృష్టించినటువంటి గొప్ప శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ని కొనియాడారు. విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని , వారు కనుగొన్నటువంటి పలు గణితంశాలను సమగ్రంగా విశ్లేషించాలని పెద్ద పోటీ పరీక్షలలో ఘన విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు.
అల్ఫోర్స్ విద్యా సంస్థల ఆరంభం నాటి నుండి శ్రీ శ్రీనివాస రామానుజన్ జ్ఞాపకార్థమై జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ప్రతి



సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చక్కటి ప్రణాళికలతో తెలంగాణ వ్యాప్తంగా 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగినదని చెప్పారు.
ఈ క్రమంలో నిర్వహించినటువంటి ఈ పరీక్షకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18,450 విద్యార్థులు హాజరైనారని చెప్పారు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ఉంటాయని మొదటి 3 స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు -5000, - 3000 & 2000 నగదు బహుమతులను ఇవ్వడంతో పాటు ప్రశంస పత్రాలను అతిథుల చేతుల మీదుగా ఈనెల 22వ తేదీన కరీంనగర్ లో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు
ప్రతి సంవత్సరం నిర్వహింపబడే ఈ అతిపెద్ద



గణిత పరీక్షకు అపూర్వ స్పందన లభించడం చాలా హర్షించదగ్గ విషయమని, ప్రధానంగా వివిధ విద్యా సంస్థల వారు అందిస్తున్నటువంటి సహకారం చాలా ప్రశంసనీయమైనదని ధన్యవాదాలు తెలియజేశారు . ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కరీంనగర్ లోని వివిధ ప్రాంతాల నుండి వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు & విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

**తెలుగు వెలుగు-హుజురాబాద్:**
రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో హుజురాబాద్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతున్న హుజురాబాద్ పట్టణం కరాటే విద్యార్థులు జగిత్యాల్ రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని వివిధ కేటగిరీలలో 9 గోల్డ్ మెడల్స్ మరియు2 సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులను హుజురాబాద్ పట్టణంలో నీ స్థానిక న్యూ కాకతీయ మోడల్ స్కూల్ లోని ప్రజాసంఘా యేల్పులు రత్నం గారు మాట్లాడుతూ.. కరాటే ఇప్పుడున్న సమాజం లో అమ్మాయిలకి అవసరం ఉందని అని చెప్పారు



నాయకుల. ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో సన్మానించి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కరాటే మాస్టర్ జలీల్ కృషిని కొనియాడారు. కరాటే పోటీలలో గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. కరాటే పిల్లల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వతను పెంపొందించి వారిలో సామాజిక స్పృహతో పాటు జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణతో కూడిన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతుందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంతో పాటు వారు ధైర్యంగా ముందడుగు వేయగలుగుతారని అభిప్రాయపడ్డారు.
రిటైర్ పిటి సారయ్య మహాత్మ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఎండి ఖలీద్ హుస్సేన్, మహాత్మ జ్యోతిరావు పూలే మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, కొలిపాక సమ్మయ్య, రిటైర్ ఎంఈఓ జమదగ్ని లక్ష్మణామూర్తి మేకల మల్లేష్, గోస్కుల మధు, గోస్కుల నాగమణి, ఎండి నవాబ్,మైనార్టీ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు..

# దహన సంస్కారాలకు 30వేల ఆర్థికసాయం

- సోషల్ మీడియా వేదికగా దాతల సహకారం
- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మ్యాడారం మురళి కమ్మరి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే క్రమంలో అతను అనారోగ్యంతో మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన అతని దహన సంస్కారాలకు డబ్బులు లేకపోవడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో స్పందించిన వారు వెంటనే సోషల్ మీడియా వేదికగా దహన సంస్కారానికి దాతలు ముందుకు రావాలని పిలుపునివ్వడంతో దాతల నుండి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం రావడంతో అట్టి డబ్బులను ఆదివారం మురళి భార్య వనజకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అందించారు. ఆర్థిక సహాయం అందజేసిన మై వేములవాడ చారిటబుల్ సభ్యులకు బాధిత కుటుంబ కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోట రాజు, కిష్టంపేట సర్పంచ్ దేవరాజు, సత్తిరెడ్డి, కరీం, బోనాల లక్ష్మారెడ్డి, రఘుపతి, శ్రీనివాస్, నారాయణ, సంజీవ్, ముత్తయ్య, రాజారాం, మల్లయ్య పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మెస్సీ

## ఫలక్‌నుమా ప్యాలెస్ వద్ద బారీ బందోబస్తు

- సిపి సజ్జన్నార్ వెల్లడి

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. గోట్ ఇండియా టూర్‌లో భాగంగా మెస్సీతో పాటు ఫుట్‌బాలర్లు రోడ్రిగో డి పాల్, లూయిస్ సువారెజ్ కూడా నగరానికి వచ్చారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు వెళ్లనున్న మెస్సీ బృందం, సాయంత్రం 7 గంటల వరకు అక్కడే ఉండనుంది. ఈ నేపథ్యంలో ఫలక్‌నుమా ప్యాలెస్ పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నుంచి ప్యాలెస్ వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్యాలెస్‌లో సుమారు 250 మంది మెస్సీని కలవనున్నారని, వారికి ముందుగానే క్యూఆర్ కోడ్ ఆధారిత పాస్‌లు జారీ చేసినట్లు వెల్లడించారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఫలక్‌నుమా ప్యాలెస్‌లో మెస్సీని కలవనున్నట్లు సీపీ తెలిపారు. మెస్సీ సుమారు రెండు గంటల పాటు ప్యాలెస్‌లో గడపనున్నారని చెప్పారు. గతంలో బెంగాల్‌లో జరిగిన ఘటనలను దృష్టిలో పెట్టుకొని భద్రతను మరింత కట్టుదిట్టం చేసినట్లు పేర్కొన్నారు. పాస్‌లు పొందిన వ్యక్తుల పూర్తి వివరాలు పోలీసుల వద్ద ఉన్నాయని
స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్‌లు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈవెంట్ విజయవంతం కావడానికి సిటీ పోలీసులకు, ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని సీపీ సజ్జనార్ కోరారు.

# ఓటుకు రూ. 40 వేలు..సర్పంచ్ ఖర్చు రూ.17 కోట్లు

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని ఒక గ్రామంలో మొదటి విడతలో గెలిచిన సర్పంచ్ అభ్యర్థి ఒకరు ఎన్నికల్లో గెలవడానికి రూ.17 కోట్ల వరకు ఖర్చు చేసినట్టు తెలిసింది. సదరు అభ్యర్థి గ్రామంలోని ఒక్కో ఓటరుకు మూడు విడుతల్లో రూ.40వేల చొప్పున పంచినట్లు సమాచారం. కొందరు మహిళా ఓటర్లకైతే వెండిగ్లాసులు, చిన్నపాటి బంగారు నగలు కూడా పంపిణీ చేశారని తెలిసింది. 780 గృహాలున్న ఆ గ్రామం లో ఓటర్లకు ఖరీదైన మద్యం పంపిణీ చేయటంతో మద్యానికే రూ.4కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పుకుంటున్నారు. 8 రోజుల ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు పెట్టిన భోజనాల ఖర్చే రూ.కోటి వరకు అయ్యిందని ప్రచారం సాగుతోంది.

**ఓటుకురూ.15,000**

రెండోవిడుత పంచాయతీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలోని పలు మేజర్ గ్రామపంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థులు సగటున రూ.3 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు ఖర్చు చేశారని సమాచారం. చేవెళ్ల డివిజన్లోని చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్, షాబాద్ మండలాల్లో ఓటుకు తక్కువలో తక్కువ రూ.3,000 నుంచి అత్యధికంగా రూ.15 వేల వరకు పంపిణీ చేశారు. జనరల్, బీసీ జనరల్ స్థానాల్లో పోటీ తీవ్రంగా ఉన్నచోట అభ్యర్థులు డబ్బుకు వెనుకాడకుండా ఖర్చు చేశారు.

**ఓటుకు రూ.10 వేలు, ఫుల్ బాటిల్**

నల్లగొండ జిల్లాలో కూడా అభ్యర్థులు పోటాపోటీగా నగదు, మద్యం, మాంసం పంపిణీ చేశారు. తిరుమలగిరిసాగర్ మండలంలోని ఒక గిరిజన తండా పంచాయతీలో ఓటుకు రూ.4 వేల నగదు, ఇంటికి కిలో మటన్, ఫుల్ బాటిల్ మద్యం పంచారు. నిడమనూరు, అనుముల మండలాల్లో ఓటుకు రూ.3 వేల నగదు, క్వార్టర్ మద్యం, ఇంటికి కిలో చికెన్ పంపిణీ చేశారు. ఐదు గ్రామాల్లో అభ్యర్థులు పోటాపోటీగా మిక్సీలు, ఫ్యాన్లు పంచారు.

**ఓటు ధర రూ.10 వేలు**

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతున్నది. పలు గ్రామాల్లో ఓటుకు భారీ ధర పలుకుతున్నది. దేశ్ముఖి, అంతమ్మగూడం గ్రామాల్లో సర్పంచులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటుకు ఏకంగా రూ.8,000 నుంచి రూ.10 వేల వరకు పంచుతున్నట్టు ప్రచారం సాగుతుంది. గ్రామాల్లో అభ్యర్థులు పోటీ పడడంతో డబ్బు పంపిణీ చేస్తున్నారు. సాధారణ సర్పంచ్ ఎన్నికలకు రూ.10 వేలు పంపిణీ చేయడంపై జోరుగా చర్చ జరుగుతున్నది. ఆయా గ్రామాలకు పెద్ద మొత్తంలో ఆదాయ వనరులు ఉన్నట్లు తెలుస్తుంది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో శనివారం రాత్రి అభ్యర్థులు ఓటర్ల ఇళ్లకు వెళ్లి రూ.1,500 నగదు, ఇంటికి ఫుల్ బాటిల్ మద్యం, కేజీ చొప్పున మటన్, చికెన్ అందించారు. కొందరు చీరలు, మిక్సీలు కూడా పంపిణీ చేసినట్లు తెలిసింది.

**మాంసం..చీరల పంపిణీ**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని ఓ పంచాయతీలో ఓటుకు రూ.7 వేల వరకు పంచారని తెలిసింది. కూసుమంచి మండలంలోని ఓ గ్రామంలోనూ ఓటుకు రూ.5 వేల చొప్పున పంపిణీ చేశారు. చాలా గ్రామాల్లో ఓటుకు రూ.1,000 నుంచి రూ.2,000 వరకు నగదుతోపాటు మద్యం, మాంసం, చీరలు, పలు రకాల బహుమతులు కూడా పంచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. మహబూబ్నగర్ జిల్లాలో ఓట్ల సంఖ్యను బట్టి గ్రామాల్లో ఒక్కో సర్పంచ్ అభ్యర్థి రూ.50-60 లక్షల వరకు ఖర్చుచేశారు. శనివారం రాత్రి ఓటుకు రూ.1,000-2,000 వరకు పంపిణీ చేశారు. నారాయణపేట జిల్లాలోని పలు గ్రామాల్లో ఓటుకు రూ.2 వేల నగదు, క్వార్టర్ మద్యం బాటిల్ పంపిణీ చేశారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఓటుకు రూ.1,000తోపాటు మహిళలకు చీరలు పంపిణీ చేశారు.గజ్వేల్ డివిజన్లోని ఓ గ్రామంలో సర్పంచ్గా గెలిచిన అభ్యర్థి.. తాను రూ.15.50లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. తన ప్రత్యర్థి రూ.25 లక్షల వరకు ఖర్చు చేసినా ప్రజలు తనవైపే నిలిచారని పేర్కొన్నారు. మరోవైపు గద్వాల జిల్లాలోని ఓ గ్రామంలో గెలిచిన అభ్యర్థి.. ఓడితే పరువు పోతుందన్న ఆలోచనతో 18లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పాడు. ఇది చూస్తుంటే రాజకీయంపై విరక్తి కలుగుతోందని వాపోయాడు.

**నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వెండి ఉంగరాలు**

నిజామాబాద్ జిల్లాలోని కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు శనివారం రాత్రి ఇంటింటికి తిరిగి ఓటర్లకు బొట్టు పెట్టి.. రూ.1,000 నగదు, మద్యం, చికెన్తో కూడిన కవర్ను చేతిలో పెట్టి ఓటు అడిగారు. నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో కొన్ని చోట్ల ఉంగరం గుర్తు వచ్చిన అభ్యర్థులు ఓటర్లకు వెండి ఉంగరాలు పంచారు. కరీంనగర్. పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల, కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లోనూ సర్పంచ్ అభ్యర్థులు ఓటుకు రూ.2,000 వరకు పంపిణీ చేశారు. నిర్మల్ జిల్లా జౌల(కే) గ్రామంలో పోటీ చేస్తున్న అభ్యర్థి బోయిన్వాడ్ వినోద్కు స్వగ్రామంలో ఇల్లు లేకపోవటంతో ఎన్నికల ప్రచారం సమయంలో బస చేసేందుకు తాత్కాలికంగా రూ.6 లక్షలతో కంటైనర్ ఇంటిని నిర్మించుకున్నాడు.

# సమిష్టిగా సమస్యలపై పోరాడండి

- సంఘాన్ని బలోపేతం చేయండి
- జర్నలిస్టులకు టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య పిలుపు
- ఘనంగా సాగిన ఖమ్మం జిల్లా మహాసభ





**తెలుగు వెలుగు-ఖమ్మం:**
రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులైన జర్నలిస్టులంతా సమన్వయంతో సమిష్టిగా ఉండాలని, సమస్యలపై పోరాడాలని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల హక్కుల సాధనే లక్ష్యంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికీ జర్నలిస్టుల పక్షమే అని, పాలకుల పక్షం కాదని ఆయన స్పష్టం చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, కేవలం జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మంలోని సిటీ సెంటర్ ఫంక్షన్ హాలులో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా
ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో ఉన్న సంఘం బాధ్యులు,
సభ్యులు సంఘం నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని, అదే విధంగా బాధ్యతతో వ్యవహరించి స్థానిక జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. అందరు ఐక్యతతో హక్కుల సాధనకు కృషి చేయాలని కోరారు. వృత్తిలో నైపుణ్యత, పనిలో పట్టుదలను పెంపొందించుకొని, క్రమశిక్షణతో కర్తవ్యాలను నెరవేర్చడం ద్వారా సంఘం ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన కోరారు. సంఘం బాధ్యులెవరైనా సరే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, తప్పులు చేసి సంఘం పరువుతీస్తే ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో మనమీద బాధ్యతలు చాలా ఉన్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పరిస్థితి రాను రాను దయనీయంగా మారుతుందని, జిల్లా,మండల కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకైతే కుటుంబ పోషణ భారంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ ఎస్, బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కరించకుండా అన్యాయం చేసిందని, అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తుందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే జాప్యం చేస్తే..త్వరలో రాష్ట్రవ్యాప్తంగా 'పాత్రికేయుల పోరు యాత్ర' తప్పదని మామిడి సోమయ్య హెచ్చరించారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఏ రాజకీయ పార్టీకో లేక ఏ ఒక్క మీడియా సంస్థకో అనుబంధం కాదని, జర్నలిస్టులందరికి సంబంధించిన సంఘం అని ఆయన పునరుద్ఘాటించారు. సంఘం సభ్యులు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంతో సమిష్టిగా ముందుకు సాగుతూ సమస్యలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ వృత్తి నైపుణ్యంతో పని చేయాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో జర్నలిస్టు సంఘాలు అనేకం ఉన్నప్పటికీ పెద్ద సంఘాలుగా చెలామని అవుతున్న కొన్ని సంఘాలు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆ సంఘాల బలహీనతలు, స్వార్ధ రాజకీయ ప్రయోజనాల వల్లే ప్రభుత్వాలు జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నాయని అన్నారు. జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం కూడా ఇదే అని ఆయన స్పష్టం చేశారు. ఈ మహాసభలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి. రాజేందర్, పాల్వాయి జానయ్య తదితరులు ప్రసంగించారు. ఈ సమావేశంలో
ఖమ్మం జిల్లా ఫెడరేషన్ నాయకులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, జిల్లా కమిటీ లీగల్ అడ్వయిజర్ పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక
-అధ్యక్షుడిగా సంతోష్ చక్రవర్తి, కార్యదర్శిగా రామకృష్ణ ఎన్నిక
-టీబీజేఏ అధ్యక్షుడుగా సామ్రాట్ గుప్తా

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తృతీయ మహాసభలో సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా టి. సంతోష్ చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, బండి కుమార్, కార్యదర్శిగా నానబాల రామకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా వేల్పుల నాగేశ్వర రావు, కొదుమూరి భద్రయ్య, కుభం రవి కుమార్, కోశాధికారి గా అర్వపల్లి నగేష్ లు
ఎన్నికయ్యారు. వీరితో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులుగా అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందబోయిన నాగకృష్ణ, వేములకొండ రమేష్, మల్లెల శిల్ప, నైని స్వాతి తదితరులు ఎన్నికయ్యారు. అదేవిధంగా తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీబీజేఏ) జిల్లా అధ్యక్షుడుగా వందనపు సామ్రాట్ గుప్తా ఎన్నికయ్యారు.

# గంగపుత్ర యువజన విభాగం అధ్యక్షునిగా కూర దేవేందర్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ గంగపుత్ర (బెస్త) యువజన విభాగం అధ్యక్షునిగా పట్టణానికి చెందిన కూర దేవేందర్ ను యూత్ సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కూర దేవేందర్ మాట్లాడుతూ యువజన విభాగం బలోపేతానికి కృషి చేస్తానని, గంగపుత్రులకు ప్రభుత్వపరంగా రావాల్సిన సంక్షేమ పథకాలను అందించే దిశగా కృషి చేస్తానని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతపల్లి సర్పంచ్

- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం అనంతపల్లి గ్రామ నూతన సర్పంచ్ చిలుక బాబు,వార్డు సభ్యులు అయితం లహరి కంబాల లక్ష్మీ, బిఆర్ఎస్ నాయకులు ఐతం శంకరయ్య ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.. ఈ సందర్భంగా వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# రెండవ రోజు ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో రెండవ రోజు పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగాయి. ఆలయ ప్రాంగణంలో ఉన్న విఐపి రోడ్డు, చెరువు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనులను ఆలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో చేపట్టారు. రాబోయే సమ్మక్క సారక్క అమ్మవార్ల జాతరకు వెళ్లే భక్తులు ముందుగా రాజన్న దర్శించుకుంటారు. భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. చెరువు పరిసరాలు, రహదారులు, ఆలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుతూ సానిటేషన్ మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లలో లైటింగ్ కలర్స్‌తో కూడిన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం, రాత్రి వేళల్లో ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు శుభ్రమైన, ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని విధాల ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అధికారులు తెలిపారు.

# మడిపల్లి గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగారపు సుమలత రఘుబాబు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 14**
జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగారపు సుమలత రఘుబాబు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్ అన్నారు ఆదివారం రోజున మడిపల్లి గ్రామంలోని శాంతినగర్, ఎస్టి కాలనీలలో మడిపల్లి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగారపు సుమలత రఘు బాబుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మడిపల్లి మాజీ సర్పంచ్ నేరెళ్ల సదానందం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల పాలనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది అర్హులైన ప్రతి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం పథకం, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం, షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్లతోపాటు,బీసీ కుల గణన, రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు








గురుకులాలలో ఉచిత విద్యతో పాటు స్కాలర్షిప్ సౌకర్యం ఉన్నత చదువులు చదివి విద్యావంతురాలు అయినటువంటి గంగారపు సుమలత రఘుబాబు ను మడిపల్లి గ్రామ సర్పంచ్ గా బ్యాటు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మడిపల్లి గ్రామాన్ని రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ
హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ల సహకారంతో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు, వృద్ధులకు, వితంతువులకు మరియు వికలాంగులకు పెన్షన్లు డ్రైనేజీ కాలువల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం, వీధి దీపాల సౌకర్యం, భూలక్ష్మి మహాలక్ష్మి ప్రతిష్టాపన, శివాలయం నిర్మాణం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన మడిపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కోసం కృషి చేస్తామని తెలిపారు
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొర్నె సంతోష్, ఒగ్గు కుమార స్వామి, అప్పల రవి, అంబాల రాజు,చిన్నవేన రమేష్, గడ్డం రాజిరెడ్డి, వడ్లూరి రాములు తదితరులు పాల్గొన్నారు

# దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది




» విద్యే విద్యార్థుల జీవితాన్ని మలిచే ఆయుధం
» క్రమశిక్షణ, కఠిన శ్రమ, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చు
» విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకం
» వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**రాచకొండ మీడియాచీఫ్ బ్యూరో, డిసెంబర్ 14**
పెద్దపెండ్యాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో నిర్వహించిన ఆరోహన్-2025 వార్షికోత్సవ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎంపీ డా.కడియం కావ్య జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.



విద్యే విద్యార్థుల జీవితాన్ని మలిచే ప్రధాన ఆయుధమని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ ఆసక్తులు, నైపుణ్యాలను గుర్తించి స్పష్టమైన లక్ష్యాలు పెట్టుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, కఠిన శ్రమ, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని అన్నారు. అలాగే ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి భయపడకుండా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నాలజీపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. వైఫల్యాలను భయపడకుండా అవే విజయానికి మెట్లుగా మలచుకోని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తమ కెరీర్ ఎంపికలో ఇతరుల ఒత్తిడికి లోనుకాకుండా తమ ఇష్టాలను, సామర్థ్యాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. లక్ష్యం స్పష్టంగా ఉంటే భవిష్యత్తులో తప్పక విజయం సాధిస్తారని స్పష్టం చేశారు. విద్యార్థులకు సరైన దిశానిర్దేశం చేయడంలో కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని, ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలల్లో నిరంతరం



నిర్వహించాలని ఎంపీ సూచించారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకమని తెలిపారు. ఇంటర్ పరీక్షల్లో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు ఎంపీ సర్టిఫికెట్ లు, మెమెంటో లను అందజేసారు. అనంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య విద్యార్థులతో మమేకమై వారిని ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాదర్ సుబుద్ధి, డీపీస్ డైరెక్టర్ రాజి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, వైస్ చైర్మన్ రవి కిరణ్ రెడ్డి, ప్రిన్సిపల్ ఇన్నా రెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరువనంతపురం తీర్పును గౌరవించాల్సిందే
# విజేత బిజెపిని అభినందించిన ఎంపి శశిథరూర్

**తెలుగు వెలుగు న్యూఢిల్లీ,డిసెంబర్13**
తిరువనంతపురం స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీని కాంగ్రెస్ పార్టీ తిరువనంతపురం ఎంపీ శశథరూర్ అభినందించారు. ప్రజాతీర్పును తప్పనిసరిగా గౌరవించాల్సిందేనని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పేర్కొన్నారు. తన సుదీర్ఘ పోస్ట్‌లో కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ను సైతం ఆయన ప్రశంసించారు. కేరళ అభివృద్ధికి యూడీఎఫ్ కట్టుబడి ఉందని అన్నారు. 'కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు వచ్చిన రోజు ఇది. తీర్పు చాలా స్పష్టంగా ఉంది. ప్రజాస్వామ్య స్ఫూర్తి తొణికిసలాడుతోందని శశిథరూర్ సంతోషం వ్యక్తం చేశారు. తిరువనంతపురంలో చారిత్రక పనితీరును బీజేపీ ప్రదర్శించిందని, సిటీ కార్పొరేషన్‌ను గెలుచుకున్నందుకు హృదయాపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. 45 ఏళ్ల లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ అవకతవకల పాలనకు వ్యతిరేకంగా మార్పు కోరుతూ తాను ప్రచారం సాగించానని, అయితే ఇదే తరహాలో మార్పు కోరుతున్న మరో పార్టీకి అంతిమంగా ఓటర్లు తీర్పునిచ్చారని చెప్పారు. స్థానిక సంస్థలకు రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ వార్డులను కైవసం చేసుకున్న యూడీఎఫ్‌ను సైతం ఆయన అభినందించారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో తాజా ఫలితాల ద్వారా ప్రజలు శక్తివంతమైన సంకేతాలనిచ్చారని అభివర్ణించారు. కష్టపడి పనిచేయడం, స్పష్టమైన ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా 2020 కంటే మంచి ఫలితాలను సాధించామన్నారు. కేరళ అభివృద్ధికి పునరకింతమై పనిచేస్తామని, సుపరిపాలనకు కట్టుబడి మునుముందుకు దూసుకు వెళ్తామని అన్నారు. కాగా, కేరళ రాష్ట్ర ఎన్నికల కమిషన్ శనివారం సాయంత్రం వరకూ వెలువరించిన ఫలితాల ప్రకారం, ఎల్డీఎఫ్ అధీనంలోని కొల్లాం, త్రిసూరి, కొచ్చిలో యూడీఎఫ్ గెలుపు ఖాయమైంది. అయితే తిరువనంతపురంలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే చారిత్రక విజయాన్ని సాధించింది. 101 వార్డుల్లో 50 వార్డులు సొంతం చేసుకుంది. అధికార ఎల్‌డీఎఫ్ 29 వార్డులు, యూడీఎఫ్ 19 వార్డులు గెలుచుకోగా, రెండు వార్డులను ఇండిపెండెంట్లు గెలుచుకున్నారు. 45 ఏళ్ల తర్వాత కామ్రేడ్ల కంచుకోటను బీజేపీ కైవసం చేసుకోవడంపై ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకొంటున్నాయి.

# ఘనంగా లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ 72వ వార్షికోత్సవ వేడుకలు

» ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని సాధించాలి
» రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

**రాచకొండ మీడియాచీఫ్ బ్యూరో, డిసెంబర్ 14**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో నైపుణ్యత సాధించినప్పుడే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ పేర్కొన్నారు. ఆబిడ్స్ లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ 72వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి అజారుద్దీన్, డాక్టర్ భూమిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, డీన్ అంజలి జనార్ధన్, ఇఫ్తే కార్ షరీఫ్, శైలేందర్ సింగ్, జయ సంహిత, చల్ల సునీత, భరత్ భూషణ్, పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోనీ లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అజరుద్దీన్ మాట్లాడుతూ... నేడు ఏఐ టెక్నాలజీతో



సాంకేతిక రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా విద్యార్థులు చదువులతో పాటు సాంకేతిక రంగంలో మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. లిటిల్ పవర్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు నేడు దేశ విదేశాల్లో ఉన్నత హోదాలో కొనసాగుతున్నారని, ఈ పాఠశాలలో విద్యార్థులకు నైపుణ్యత కలిగిన విద్యను అందించడంలో ఉపాధ్యాయుల ప్రత్యేక కృషి ఉందని అన్నారు. మంత్రి అజారుద్దీన్ ను ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోనీ, కరస్పాండెంట్ బ్రదర్ జె కబ్, వైస్ ప్రిన్సిపల్ అపోలో శాలువా, మెమొంటో, మొక్కలతో ఘనంగా



సత్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఆర్కెస్ట్రా, కవ్వాలి, నాటక ప్రదర్శన, వివిధ పాటల పైన విద్యార్థుల నృత్యాలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. స్టేజ్ పైన పిల్లలు నృత్యాలు చేస్తుంటే వారి తల్లిదండ్రులు ఆనందంతో ఈలలు చప్పట్లతో అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అజిత్ కుమార్, సంపత్ కుమార్, బ్రిడ్జ్ మోహన్, రమేష్, శ్రీధర్, బాల్ రెడ్డి, దీప్తి జైస్వాల్, సునీత మరియా, లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంధ క్రికెటర్ దీపిక వినతి స్వగ్రామానికి రోడ్డు మంజూరు

**వెంటనే ఆదేశాలు ఇచ్చిన డిప్యూటి సిఎం**

అంధ క్రికెటర్ దీపిక కోరిందే తడవు ఆ గ్రామానికి రోడ్డు మంజూరయ్యింది. డిప్యూటి సిఎంను అడిగిందే తడవుగా ఆమన వెంటనే రోడ్డును మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల గ్రామం తంబాళహట్టికి చెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్ కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను
ఆదేశించారు. ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

# ఆరెపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...

- ఆదరించి ఆశీర్వదించండి.. 'ఉంగరం" ఓటర్లకు విజ్ఞప్తి చేసిన సర్పంచ్ అభ్యర్థి దామర కొండ హిమబిందు కొమురయ్య

**రాచకొండ మీడియాచీఫ్ బ్యూరో, డిసెంబర్ 14**
ఈనెల 17న జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో 'ఉంగరం" గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సహకారంతో.. ఆరెపల్లి గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరిచి, ఆరేపల్లి గ్రామాన్ని నియోజకవర్గంలోనే ది బెస్ట్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని, ఆదరించి ఆశీర్వదించాలని సర్పంచ్ అభ్యర్థి దామర కొండ హిమబిందు కొమురయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర



సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పెద్దలు అధిష్టానం ఆధ్వర్యంలో.. 25 సంవత్సరాల పోరాటాన్ని కాంగ్రెస్ పార్టీని కాపాడి అధికారం కు తీసుకువచ్చి, రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకున్నామన్నారు. సర్పంచ్ అభ్యర్థి హిమబిందు కొమురయ్య మాట్లాడుతూ.. 25 సంవత్సరాల నుండి నీతిగా, నిజాయితీగా, గ్రామ ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తున్న ప్రజా నాయకుడు తెలంగాణ కొమురయ్య ఇంతవరకు ఎలాంటి పదవి ఆశించలేదని, ఇప్పుడు నా పోరాటాన్ని నా సేవను నా నిజాయితీ నీతి ప్రజల సేవ చేసే నాయకుడిగా చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ చెప్పినట్టుగా నిజాయితీ ప్రజల కోశానికి సేవ చేసే ఆరేపల్లి గ్రామ సర్పంచి కాంగ్రెస్ పార్ట అభ్యర్థి దామర కొండ హిమబిందు ను కొమురయ్యను తెలంగాణ గెలిపించండి దీవించండి గ్రామ సేవగా పనిచేస్తాను మద్యం డబ్బులకు అమ్ముడుపోకండి గ్రామ ప్రజలారా.. గ్రామ ప్రజలే నష్టపోతారు, గ్రామాన్ని కాపాడి అభివృద్ధి చేసే సర్పంచి దామర కొండ హిమబిందును కొమురయ్యను ఆస్వరించండి అని కోరారు ఆశీర్వదించండి అని కోరారు.

# కళ్లముందే కన్నకూతురు మృతి

» తను నడుపుతున్న ఆటో కిందపడి దుర్మరణం
» గూగుల్ మ్యాప్ చూసుకుంటూ పోవడంతో ప్రమాదం

**తెలుగు వెలుగు అనకాపల్లి,డిసెంబర్13**
మృత్యువు ఏ రూపంలో వస్తుందో ఎవ్వరికీ తెలీదు. అప్పటి వరకు ఆడుతూ పాడుతూ తమ కళ్లముందే ఉన్న వారు హఠాత్తుగా మృత్యుఒడిలోకి వెళుతుంటారు. అనుకోని ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు విడుస్తుంటారు. అయితే కళ్లెదుట అయిన వారు ప్రాణాలు విడిస్తే ఆ బాధ వర్ణణాతీతమనే చెప్పాలి. ప్రాణాల కోసం కొట్టమిట్టాడుతున్న ఆత్మీయులను కాపాడుకోలేక వారు నరకయాతన అనుభవిస్తారు. ఇలాంటి ఘటనే అనకాపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. తండ్రి కళ్ల ముందరే కుమార్తె ప్రాణాలు విడిచింది. తన ముందే కన్నబిడ్డ అలా చనిపోవడంతో ఆ తండ్రి కుప్పకూలి పోయాడు. అనకాపల్లి జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. సునీత అనే (18) యువతి రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. అది కూడా తండ్రి ఆటో కింద పడి ఆమె ప్రాణాలు కోల్పోయింది. శనివారం ఉదయం టెట్ పరీక్ష కోసం స్వయంగా తండ్రి ఆటోలోనే పరీక్షా కేంద్రానికి బయలుదేరింది సునీత. కుమార్తెను ఎగ్జామ్ సెంటర్‌కు తీసుకెళ్లేందుకు సదరు తండ్రి గూగుల్ మ్యాప్ సహాయం తీసుకున్నాడు. అయితే అదే తన కుమార్తెను దూరం చేస్తుందని అతడు ఊహించలేకపోయాడు. గూగుల్ మ్యాప్ చూసుకుంటూ ఆటో నడుపుతుండగా అనకాపల్లి జిల్లా సుంకరమేట్ట వద్ద ఆటో ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో సునీత అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. పరీక్ష రాసేందుకు వెళ్తున్న కూతురు.. తన ఆటోకింద పడి ప్రాణాలు వివడవడంతో ఆ తండ్రి గుండెలవిసేలా రోదించడం అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సెంటెనరీ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**రాచకొండ మీడియాచీఫ్ బ్యూరో, డిసెంబర్ 14**
హన్మకొండ సెంటెనరీ బాప్టిస్ట్ చర్చిలో మహిళలతో కలిసి నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, కుటుంబం నుంచి సమాజం వరకు విలువలను నిలబెట్టేది మహిళలేనని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ, విద్య, ఉపాధి, నాయకత్వంలో మరింత బలంగా నిలవాలని ఆకాంక్షించారు. అలాగే క్రిస్మస్ సందేశమైన సేవ, త్యాగం, మానవత్వాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో మహిళల




రక్షణ, సౌకర్యాలు, సామాజిక భద్రతను బలోపేతం చేసే దిశగా రెండు ప్రైవేటు బిల్లులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఉద్యోగ రంగంలో నెలసరి సమయంలో మహిళలకు సెలవుతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఒక బిల్లును ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. అలాగే ఒంటరి మహిళలు, వితంతువులకు కేంద్ర ప్రభుత్వం ఆధార




వేతనాలు, గృహ భద్రత కల్పించాలని కోరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అరుణ కుమారి, ఎమ్మెల్యే గారి సతీమణి నీలిమ రెడ్డి, మరియు సునిత ఆనంద్, సీబీసీ ప్రెసిడెంట్ విజయ్ స్వరూప్, పాస్టర్ నిరంజన్ బాబు, సెక్రెటరీ శాంత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ పేరెత్తితేనే వణకిపోతున్నారు

- ఆనా సింహాలమన్నారు..నేడు గ్రామ సింహాల్లా మారారు
- కొడాలి నానికి మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్

మాజీ మంత్రి కొడాలి నానికి కార్మికశాఖ మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంతోషం కోసం కొడాలి నాని నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని మండిపడ్డారు. రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజ లాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అవాకులు చవాకులు పేలాటం ఎందుకు ఇప్పుడు డైపర్లు వేసుకు తిరగడం ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. పులులు, సింహాలు అంటూ ఇప్పుడు గ్రామ సింహాలుగా మారిపోయారంటూ ఎద్దేవా చేశారు. ముందు యోగా, వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకో అంటూ కొడాలి నానికి హితవుపలికారు. మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతల సంతకాల సేకరణ ఓ బోగస్ అని అన్నారు. వైసీపీ కార్యకర్తలు సంతకాలు పెట్టి పెట్టి వాళ్ళ చేతులు పడిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారేమో సంతకాల సేకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో విశాఖ దూసుకుపోతోందన్నారు. వైసీపీ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా, కబ్జాలకు కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. విశాఖ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారని ÷ర్ అయ్యారు. కక్ష సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబుపై పెట్టిన కేసులు ఒక్కొకటిగా వీగిపోతున్నాయని తెలిపారు. చంద్రబాబుని చూసి నేర్చుకుంటే ఇంకో 25 సంవత్సరాల తర్వాత అయినా అధికారం కోసం పోటీపడే అవకాశం ఉంటుంది అంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధిని చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు.

# కరాటేలో బడిచౌడి విద్యార్థుల ప్రతిభ

**రాచకొండ మీడియాచీఫ్ బ్యూరో, డిసెంబర్ 14**
కాచిగూడ, బడిచౌడిలోని కేంబ్రిడ్జి హైస్కూల్ కరాటే మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు ఆదివారం యూసుఫ్గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబర్చి పథకాలను గెల్చుకున్నారు. గోల్డెన్ డ్రాగన్ కరాటే




అకాడమీ డైరెక్టర్ విక్కి మాస్టర్ ఆధ్వర్యంలో నేషనల్ ఆల్ స్టైల్ కరాటే ఓపెన్ చాంపియన్ షిప్ 2025 పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి 24 గోల్డ్‌మెడల్స్, 17 సిల్వర్ మెడల్స్, 8 బ్రాంజ్ మెడల్స్ను సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులకు సినీనటుడు డాక్టర్ సుమన్ తల్వార్ మెడల్స్, సర్టిఫికెట్ల్ను అందజేశారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ షిహాన్ సిద్దార్థ్ షా, స్కూల్ కరస్పాండెంట్ శంతన్ కుమార్, ప్రిన్సిపల్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



# రోషన్‌కు ఓ మంచి సినిమా ఇచ్చాం!

“ఈ సినిమానే నా జీవితం అనుకున్నా. కొన్ని రోజులుగా విశ్రమించకుండా దీనిపైనే దృష్టిపెట్టి పని చేశా. విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన ఎంతో తృప్తినిచ్చింది. నా రెండో సినిమానే ఇలాంటి ఓ మంచి కథతో తెరకెక్కడం నా అదృష్టం” అన్నారు రోషన్ కనకాల. ఆయన కథానాయకుడిగా... సందీప్‌రాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ‘మోగ్లీ 2025’. సాక్షి కథానాయిక. టి.జి.విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మించారు. శనివారం ప్రేక్షకుల ముందుకొచ్చిందీ చిత్రం. ఈ సందర్భంగా చిత్రబృందం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ మాట్లాడుతూ “ఎంతో పరిధి ఉన్న సినిమా ఇది. రోషన్‌కి ఓ మంచి సినిమాని ఇచ్చాం అనుకుంటున్నాం” అన్నారు. రోషన్ కనకాల మాట్లాడుతూ “మా సినిమా టికెట్టు ధర రూ.99 మాత్రమే. సరదాగా కుటుంబంతో కలిసి వెళ్లారంటే కచ్చితంగా మా సినిమా వినోదం పంచుతుంద”న్నారు. ఈ కార్యక్రమంలో కథానాయిక సాక్షి మదోల్కర్, వైవా హర్షతోపాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.

# ప్రేమలో పడతారా..?

ఎంచుకున్న పాత్రలతోనే గుర్తుండిపోయే అందాల తారలలో మృణాల్ ఠాకూర్ ముందు వరుసలో ఉంటుంది. త్వరలో ఆమె.. బాలీవుడ్ కథానాయకుడు సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి తన ప్రేమకథను ప్రేక్షకులకు పరిచయం చేయడానికి ముస్తాబవుతోంది. వీరిద్దరూ జంటగా నటిస్తున్న చిత్రం ‘దో దీవానే సెహర్ మే’. ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ నిర్మిస్తున్నారు. రవి ఉద్యవార్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ‘శశాంక్, రోస్నితో కలిసి మీరు కూడా ప్రేమలో పడతారా’ అనే వ్యాఖ్యలతో ఈ సినిమా నుంచి కొత్త పోస్టర్లను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది మృణాల్. మ్యూజికల్ లవ్‌స్టోరీగా దీన్ని తీర్చిదిద్దుతున్నట్లు, ఇందులో మృణాల్, సిద్ధాంత్‌ల జోడీ తెరపై ఆకర్షణీయంగా కనిపిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 26న థియేటర్లలోకి రాబోతుందీ చిత్రం.



# శంకరవరప్రసాద్‌గారు... 12న వస్తారు!


సంక్రాంతి సినిమాలు ఒక్కొక్కటిగా విడుదల తేదీల్ని ఖరారు చేసుకొంటున్నాయి. చిరంజీవి కథానాయకుడిగా... అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘మన శంకరవరప్రసాద్‌గారు’ జనవరి 12న వస్తున్నట్టు చిత్రబృందం శనివారం ప్రకటించింది. పండగకు రెండు రోజుల ముందుగానే విడుదలవుతున్న ఈ చిత్రానికి పండుగ సెలవులన్నీ కలిసొస్తాయని చిత్రబృందం చెబుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే చిత్రీకరణని పూర్తి చేసుకుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాల్ని జరుపుకొంటోంది. చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించారు. వెంకటేశ్ కీలక పాత్రని పోషించారు. ఇప్పటికే రెండు పాటల్ని విడుదల చేశారు. కలయికతోనే అంచనాల్ని పెంచిన ఈ చిత్రం అందుకు దీటుగా రూపొందుతోందని, తప్పకుండా ప్రేక్షకుల్ని అలరిస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: సమీర్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైన్: ఏఎస్ ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.

**వెంకీ సందడి 20 నిమిషాలు**

“నాకు చాలా ఇష్టమైన హీరో వెంకటేశ్. ఆయన పుట్టినరోజున ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించడం ఆనందంగా ఉంది” అన్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ సినిమా గురించి పలు ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. వెంకటేశ్ ఈ సినిమాలో చిరంజీవితో కలిసి 20 నిమిషాలసేపు సందడి చేస్తారని చెప్పారు. “ఒక తరం ప్రేక్షకుల్ని ఊపేసిన, కొన్ని దశాబ్దాలుగా అలరిస్తున్న మూలస్తంభాల్లాంటి కథానాయకులు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేశ్, నాగార్జున. వీళ్లలో ఏ ఇద్దరు కలిసి కనిపించినా చూడాలనే కల ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది. చిరంజీవి, వెంకటేశ్‌ని కలిసి చూపించే అవకాశం నాకు ఈ సినిమాతో లభించింది. వాళ్లు కలిసి పంచే వినోదాన్ని చూపించేందుకు ఆత్రుతగా ఎదురు చూస్తున్నా” అన్నారు అనిల్ రావిపూడి. వెంకటేశ్ పుట్టినరోజును పురస్కరించుకుని చిరంజీవి సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. శనివారం ఈ సినిమాలోని వెంకటేశ్ లుక్‌నీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సుస్మిత కొణిదెల, సాహు గారపాటి పాల్గొన్నారు.



# ‘దండోరా’ వేసినట్టే భావోద్వేగాలు



“ప్రేక్షకులకు సందేశాలు... సలహాలు ఇచ్చే పరిస్థితుల్లో నేటి సినిమా లేదు. భావోద్వేగాలతో కూడిన పక్కా వాణిజ్య ప్రధానమైన కథతోనే మా ‘దండోరా’ తెరకెక్కింద”న్నారు ప్రముఖ నటుడు శివాజీ. ఆయనతోపాటు, నవదీప్, నందు, రవికృష్ణ కీలక పాత్రల్లో నటించిన చిత్రమిది. మురళీకాంత్ దర్శకుడు. రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు. ఈ నెల 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఇందులోని దండోరా... పాటని శనివారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ‘నిను మోసినా నను మోసినా... అమ్మ పేరు ఒకటేనన్నా...’ అంటూ సాగే ఈ పాటని కాసర్ల శ్యామ్ రచించారు. మార్క్ కె.రాబిన్ స్వరకర్త. ఆయనే ఆంథోనీ దాసన్‌తో కలిసి ఆలపించారు.పాట విడుదల అనంతరం శివాజీ మాట్లాడుతూ “తెలంగాణ మూలాల నుంచి వచ్చిన కథ ఇది. హాస్యం, డ్రామా, కథలో కనిపించే దూకుడు... ఇలా ప్రతీ భావోద్వేగం దండోరా వేసినట్టే ఉంటుంది. ప్రతి పాత్రకీ ప్రాధాన్యం ఉంటుంది. మంచి కథలు చేయాలనుకుని నేను విన్న 70, 80 కథల్లో నాకు నచ్చిన అతి కొన్నింటిలో ఇదొకటి. దేశం మొత్తం ఈ కథ గురించి మాట్లాడుతుందేమో” అన్నారు. టికెట్ ధరలు అందుబాటులో ఉండాల్సిందేనన్న ఆయన, మల్టీప్లెక్స్‌ల్లో తినుబండారాల ధరల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ‘వేళ్లూనుకుపోయిన కులవ్యవస్థపై చాలా లోతైన విషయాల్ని ఇందులో స్పృశించినా... ప్రతి సన్నివేశం కమర్షియల్ కోణంలో సాగుతూ ప్రేక్షకుడికి వినోదం పంచుతుంద’న్నారు నందు. 23నే ఓవర్సీస్‌లో ప్రీమియర్ షోల్ని వేస్తున్నట్టు చెప్పారు నిర్మాత రవీంద్ర బెనర్జీ. ఈ కార్యక్రమంలో కథానాయిక మణిక, మైత్రీ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహేలు వాయిదా



“చీకట్లో నేను చూసిన ఆ ఎరుపెక్కిన కళ్లు.. కల అయితే కాదు. అది కలే అయినా ఆ కళ్లను నేను మర్చిపోను” అంటూ ఇటీవలే ‘రాహేలు’ ప్రపంచాన్ని పరిచయం చేసింది హనీ రోజ్. సోషల్ మీడియా వేదికగా ప్రేక్షకుల్ని పలకరిస్తూ.. కుర్రకారుని ఆకట్టుకునే ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. ఆనందిని బాలా దర్శకత్వం వహించారు. ఇప్పటికే తెరపైకి రావాల్సిన ఈ సినిమా కొన్ని కారణాలతో వాయిదా వేసినట్లు తెలుపుతూ.. ఇన్‌స్టా వేదికగా మరో కొత్త పోస్టర్‌ను పంచుకుంటూ ఓ పోస్ట్ పెట్టింది చిత్రబృందం. “ప్రస్తుత సమయం, విడుదల పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని.. మా ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇవ్వడానికి ‘రాహేలు’ను అతి త్వరలో థియేటర్లలోకి తీసుకొస్తాం” అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. రివేంజ్ డ్రామాగా తీర్చిదిద్దిన ఈ మలయాళ చిత్రంలో చందు సలీంకుమార్, రాధికా రాధాకృష్ణన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

# చిక్కుల్లో పాపిరెడ్డి గ్యాంగ్

పాతిపెట్టిన శవాన్ని తీసుకొచ్చేందుకు శ్రీశైలం అడవుల్లోకి వెళ్లిన ఓ గ్యాంగ్‌కి ఎలాంటి చిక్కులు ఎదురయ్యాయి? ఇంతకీ ఆ శవం ఎవరిది? దాంతో ఈ గ్యాంగ్‌కి పనేమిటి? తదితర విషయాలు తెలియాలంటే ‘గుర్రం పాపిరెడ్డి’ చిత్రం చూడాల్సిందే. నరేశ్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన చిత్రమిది. మురళీమనోహర్ దర్శకత్వం వహించారు. వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా శనివారం ట్రైలర్‌ని విడుదల చేశారు. “తెలివిలేని ఓ గ్యాంగ్ నేపథ్యంలో సాగే కథ ఇది. అనుకోకుండా చిక్కుల్లో పడినప్పుడు గ్యాంగ్‌లోని గుర్రం పాపిరెడ్డి ఏం చేశాడు? అనేది ఆసక్తికరం”అని చెప్పాయి చిత్రవర్గాలు.



# పవన్ అభిమానులకు విందు ‘ఉస్తాద్ భగత్‌సింగ్’

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన ‘ఉస్తాద్ భగత్‌సింగ్’ చిత్రం అభిమానుల అంచనాలకు మించి ఉండబోతుందని డైరెక్టర్ హరీష్‌శంకర్ అన్నారు. కాకినాడలోని ఆదిత్య విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి చిత్రంలోని ‘దేఖ్‌లేంగే సాలా..’ అనే పాటని ఆవిష్కరించారు. భాస్కరభట్ల సాహిత్యం అందించిన ఈ పాటకి దేవిశ్రీప్రసాద్ స్వరాలు అందించగా, విశాల్ దద్లానీ, హరిప్రియ ఆలపించారు. ఈ వేడుకలో హరీశ్ మాట్లాడుతూ “ఈ సినిమా కోసం పవన్ కల్యాణ్ ప్రాణం పెట్టి పనిచేశారు. దేవిశ్రీ ప్రసాద్ అద్భుతమైన స్వరాల్ని అందించార”న్నారు. “ఉస్తాద్..’ లాంటి ఓ కమర్షియల్ సినిమాలో సందేశం నిండిన ‘దేఖ్‌లేంగే సాలా..’ పాటకి స్వరాలు ఇచ్చే అవకాశం రావడం ఆనందంగా ఉంది. పవన్ అభిమానులకు విందులా ఉంటుంది ఈ సినిమా”అని చెప్పారు ఈ చిత్ర సంగీద దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్. సెప్టెంబరు 2న పోస్టర్ విడుదల చేశామని, పాటను ఇక్కడ విడుదల చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. నవీన్ ఎర్నేని, వై.రవి శంకర్ సంయుక్తంగా మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నిర్మిస్తున్నారన్నారు. ఈ చిత్రంలో శ్రీలీల, సాక్షి వైద్య, అశుతోష్ రాణా, ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.



# నేను గొప్ప నటుడిని కాదు: సల్మాన్‌ఖాన్

తనకు తోచినట్లుగా యాక్ట్ చేస్తానని, తానేం గొప్ప నటుడిని కాదని సల్మాన్‌ఖాన్ పేర్కొన్నారు. ఎమోషనల్ సీన్‌లో తాను ఏడిస్తే.. ప్రేక్షకులు నవ్వుతారని వ్యాఖ్యానించారు. సౌదీ అరేబియాలో జరిగిన ‘రెడ్ సీ ఇంటర్నేషన్ ఫిల్మ్ ఫెస్టివల్’లో మాట్లాడారు. ఇలా తనను తాను తగ్గించుకోవడాన్ని ఆయన అభిమానులు ఇష్టపడలేదు. వారిలో ఒకరు స్పందిస్తూ.. ‘తెరపై మీరు ఎమోషనల్ అయితే మేం కూడా భావోద్వేగానికి గురవుతాం’ అంటూ అభిమానం వ్యక్తం చేశారు. సల్మాన్ కామెంట్లకు సంబంధించిన వీడియోపై సోషల్ మీడియాలోనూ పలువురు అభిమానులు స్పందించారు. సల్మాన్ గ్రేట్ యాక్టర్ అంటూ ‘బజరంగీ భాయిజాన్’ తదితర సినిమాల్లోని పాత్రలను ఉదహరిస్తున్నారు.

**25 ఏళ్లుగా బయట నో డిన్నర్: సల్మాన్**

అదే ఈవెంట్‌లో వ్యక్తిగత జీవితం గురించి కూడా సల్మాన్ మాట్లాడారు. గత 25 ఏళ్లలో తాను బయట డిన్నర్ చేయలేదని చెప్పారు. ఇల్లు, షూటింగ్ స్పాట్, ఎయిర్‌పోర్టులే ప్రపంచంగా మారాయని అన్నారు. మరోవైపు, స్నేహితులను తలచుకుంటూ భావోద్వేగంగా మాట్లాడారు. క్లోజ్ ఫ్రెండ్స్‌ను కొందరిని పోగొట్టుకున్నానని, ప్రస్తుతం నలుగురు మిత్రులే ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది ‘సికందర్’తో ప్రేక్షకులను పలకరించిన సల్మాన్‌ఖాన్.. ‘బ్యాటిల్ ఆఫ్ గల్వాన్’ (%దీఫ్శ్రీవ శీట +ఖశ్రీఖుఅ%)లో నటిస్తున్నారు. 2020లో తూర్పు లద్దాఖ్ సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో భారత్, చైనా జవాన్ల మధ్య తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంతో రూపొందుతోంది.